ప్రజాశక్తి

మంగళవారం 7 మే 2024 8 పేజీలు





శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆత్మకూరులో కాంగ్రెస్‌ది ఘన చరిత్ర..!

9 సార్లు కాంగ్రెస్

2 సార్లు టిడిపి

3 సార్లు ఇండిపెండెంట్లు

1952-2024 ఎన్నికల రివ్యూ

ఆత్మకూరు నియోజకవర్గంలో గతం కాంగ్రెస్‌పార్టీదే. ఇక్కడ నుంచి అభ్యర్థి బెజవాడ గోపాల్‌రెడ్డి ముఖ్యమంత్రి గా పనిచేశారు. 1952 నుంచి 2024 వరకు జరిగిన ఎన్నికల్లో తొమ్మిదిసార్లు ఇక్కడ నుంచి కాంగ్రెస్‌పార్టీ గెలిచింది. రెండు సార్లు టిడిపి విజయం సాధించింది. మూడు సార్లు ఇక్కడ ప్రజలు ఇండిపెండెంట్‌లకు అవకాశం ఇచ్చారు. ఈ ప్రాంత నేతలు రాష్ట్ర మంత్రివర్గంలోనూ కీలకంగా వ్యవహరించారు. ప్రస్తుతం వైసిపి, టిడిపి నువ్వా నేనా అన్నట్లు పోటీపడుతున్నారు.



మేకపాటి గౌతమ్‌రెడ్డి



మేకపాటి విక్రమ్ రెడ్డి



ఆనం రామనారాయణ రెడ్డి



కొమ్మి లక్ష్మయ్య నాయుడు



బొల్లినేని క్రిష్ణయ్య



బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఆత్మకూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎక్కువ సార్లు విజయం సాధించారు. ఈ నియోజకవర్గం నుంచి ఆనం కుటుంబం ఎక్కువ సార్లు గెలిచారు. 1952లో తొలిసారి ఆత్మకూరు నియోజకవర్గంలో జరిగి నప్పుడు జిసి కొండయ్య (ఇండి) అభ్యర్థి అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి జిటి నాయుడుపై సుమారు 10వేల ఓట్లతో విజయం సాధించారు. ఆరోజు ల్లో కాంగ్రెస్‌పార్టీ బలంగా ఉన్న ఇక్కడ ఓటర్లు ఇండిపెండెంట్‌లుగా గెలిచారంటే ఇక్కడ ఓటర్లు విజ్ఞత అర్దమౌతొంది 1955లో బెజవాడ గోపాల్‌రెడ్డి (కాంగ్రెస్) ఇండిపెండెంట్ అభ్యర్థి జి,సి కొండయ్య పై విజయం సాధించా రు. 1958లో జరిగిన ఉప ఎన్నికల్లో ఆనం సంజీవరెడ్డి (కాంగ్రెస్) పి.ఎస్.పి అభ్యర్థి జిసి కొండ య్యపై గెలిచారు. 1962లో జరిగిన ఎన్నికల్లో మళ్లీ ఆనం సంజీవ రెడ్డి (కాంగ్రెస్) ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసిన పిఆర్‌రెడ్డి పై విజయం సాధించారు. 1967లో రిగిన ఎన్నికలో పెళ్లకూరు రామచంద్రా రెడ్డి (ఇండి) కాంగ్రెస్ అభ్యర్థి ఆనం సంజీవరెడ్డిపై విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో ఇండిపెండెంట్ కాంగ్రెస్‌పై విజయం సాధించడం గొప్ప విషయ మే. 1972లో ఎన్నికల్లో కె. శ్రీహరినాయుడు (కాంగ్రెస్) ఇండిపెండెంట్ అభ్యర్థి జిసి కొండయ్యపై విజయం సాధించారు. 1978లో బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి రాజకీయాల్లో వచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేశారు. జనతాపార్టీ తరపున పోటీచేసిన జిసి కొండయ్యపై విజయం సాధించారు. 1983లో ఎన్‌టిరామారావు పార్టీ ఏర్పాటు చేయడంతో ఆనం కుటుంబం ఆపార్టీలో చేరింది. ఆనం వెంకటరెడ్డి (టిడిపి) కాంగ్రెస్ అభ్యర్థి బి. సుందరరామిరెడ్డిపై 14

2లో

కాంగ్రెస్‌ది ప్రజా మేనిఫెస్టో..!

నెల్లూరు అభివృద్ధికి పక్కా ప్రణాళిక - కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కె.రాజు



మాట్లాడుతున్న కె రాజు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ మేనిఫెస్టో రూపొందించిందని, నెల్లూరు జిల్లాను పక్కాగా అభివృద్ధి చేయడానికి తమ వద్ద ప్రణాళిక ఉందని నెల్లూరు కాంగ్రెస్‌పార్టీ ఎంపి అభ్యర్థి కె. రాజు అన్నారు. సోమవారం నగరంలోని ఓ హోటల్‌లో నెల్లూరు జిల్లా కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోను ఆయన ఆవిష్కరించారు. తాను నెల్లూరు జిల్లాలో కలెక్టర్‌గా పనిచేసిన రోజులకు ఇప్పటి పరిస్థితులు చేస్తే ఆవేదన కలుగుతుందన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, పరిశ్రమల ఏర్పాటుకు అనేక అవకాశాలున్నప్పటికీ టిడిపి, వైసిపి పట్టించుకోలేదన్నారు. జిల్లాలో ఏదైనా

2లో

ప్రజల పక్షాన పోరాడేది సిపిఎం



ప్రచారంలో మాట్లాడుతున్న మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజల పక్షాన నిరంతరం పోరాడేది సిపిఎం అని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మన్నూరు భాస్కరయ్య తెలిపారు. సోమవారం నెల్లూరు నగరంలోని కపాడిపాళెం ప్రాంతంలో నగర అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న ఇండియా బ్లాక్ సిపిఎం నగర అభ్యర్థి మూలం రమేష్ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కపాడిపాళెం ప్రాంతంలో డ్రెయినేజీ, తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. ప్రజల కనీస సౌకర్యాలను సైతం ప్రస్తుతం అధికారంలోని పాలకులు పరిష్కరించలేని దుస్థితిలో ఉన్నారన్నారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలోని బిజెపి మైనార్టీ, క్రిస్టియన్లు, దళిత గిరిజన వర్గాలపై దాడులకు ఒడిగడుతుందన్నారు. అటువంటి పార్టీకి ప్రత్యక్షంగా టిడిపి, జనసేన పరోక్షంగా వైసిపి పార్టీలు రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కిం చుకునేందుకు మద్దతు ఇస్తున్నాయన్నారు. గడిచిన 30 సంవత్సరాల నుంచి

2లో

'బుర్రా' ఇంటింటి ప్రచారం



బుర్రాను సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఉలవపాడు : మండలంలోని కష్ణాపురం గ్రామ పంచాయతీలో సోమవారం వైసిపి కందుకూరు ఎంఎల్ఎ అభ్యర్థి బుర్రా మధు సూదన్ జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా భీమవరం వైసిపి నాయకులు చీమకుర్తి కష్ణారెడ్డి, కృష్ణాపురం వైసిపి నాయకులు మోటుపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆయన్ను ఘనంగా స్వాగతిం చారు. మధుసూదన్ రావు కాలనీలో ప్రతి ఇంటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసు కున్నారు.ప్రభుత్వం అధికారం రాగానే గ్రామంలోప్రతి సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. వైసిపి మండల నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్టాభివృద్ధి సాధ్యం : కాకర్ల



ప్రచారం చేస్తున్న కాకర్ల సురేష్

ప్రజాశక్తి-ఉదయగిరి :చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఉదయగిరి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. సోమవారం దుత్తలూరు మండల నాయ కత్వంలో చేపట్టిన పల్లె పల్లెకు కాకర్ల కార్యక్రమానికి గ్రామ గ్రామాల నుండి పసుపు జెండాలతో, భారీగా బాణాసంచాలను కాలుస్తూ బ్యాండ్ మేళంతో మంగళ హారతులు నిస్తూ జనం నీరాజనాలు పలికారు. మొదటగా వెంకటంపేటలో వెలసిన అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెంకటం పేట, పాపంపల్లి, నందిపాడు, రెడ్లదిన్నె, రాచవారి పల్లి, బైరవరం ఆ గ్రామాలకు సంబంధించిన ఎస్‌సి ఎస్‌టి బిసి కాలనీలలో టిడిపి నాయకత్వంలో మండల కన్వీనర్ వెంకటరత్నం

2లో

మాఫియా ప్రభుత్వాన్ని తరిమికొట్టండి..

7లో

రోడ్డు ప్రమాదంలో ఎంఎల్ఎ పిఎ దుర్మరణం

6లో

రక్షిత మంచినీటి సరఫరాలో నిర్లక్ష్యం

8లో

పోస్టల్ బ్యాలెట్ జోరు..!



మాట్లాడుతున్న కలెక్టర్

- రెండో రోజు భారీగా నమోదు
- 8వ తేదీ చివరి రోజు
- ఎన్నికల అధికారి పర్యవేక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో జోరుగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ జరుగుతోంది. ఈనెల 5నుంచి 8 తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ కోసం జిల్లా ఎన్నికల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల అధికారి హరినారాయణన్ ఆది, సోమవారాల్లో జిల్లాలోని ప్రధాన పోలింగ్ స్టేషన్లు సందర్శించారు. ఏర్పాట్లు, పోలింగ్ నిర్వహణ, ఇబ్బం దులను స్వయంగా పర్యవేక్షిస్తు న్నారు. తొలి రోజు ఎనిమిది నియోజ కవర్గాల్లోని పోలింగ్ కేంద్రాల్లో 31.5 శాతం మంది ఓటు హక్కును వినియో గించుకున్నారు. మొత్తం 19,834 మంది ఓటర్లు ఉంటే ఆదివారం ఒక్కరోజు 6251 మంది ఓటర్లు తమ హక్కు విని యోగిం చుకున్నారు. సోమవారం ఉదయం నుంచి జరిగిన పోలింగ్‌లో జిల్లా వ్యాపితంగా సుమారు 73 శాతం వరకు పోలింగ్ జరిగినట్లు సమాచారం. నెల్లూరు నగరంలో 74 శాతం నమోదైయింది. తొలి రోజు 812 పోలింగ్, రెండో రోజు 276 మంది ఓటు వినియోగించుకున్నారు. ఆత్మకూరు 72 శాతం అయింది. అందులో తొలి రోజు 706 మంది, రెండో రోజు 987 మంది ఓటు వేశారు. సర్వేపల్లిలో 78 శాతం పోలింగ్‌లో తొలిరోజు 387 మంది, రెండో రోజు 608 మంది ఓటు వేశారు.

నేడు, రేపు కూడా పోస్టల్ బ్యాలెట్‌కు అదికారులు ఏర్పాట్లు చేశారు. వంద శాతం పోలింగ్ జరగాల్సి ఉంది. ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు హక్కు వినియోగించుకుంటున్నట్లు సమా చారం. జిల్లా ఎన్నికల అధికారి హరి నారా యణన్ సోమవారం జిల్లాల్లో విస్తృతంగా పర్యటించారు. ఉదయ గిరిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో పోలింగ్‌ను పరిశీలిం చారు. అక్కడ ఉద్యోగులతో మాట్లాడారు. ఆత్మ కూరు పొలిటెక్నిక్ కాలేజీలో

2లో

కాంగ్రెస్‌ది ప్రజా మేనిఫెస్టో..!

మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి జరిగిందంటే అది కాంగ్రెస్‌పార్టీ పాలనలోనే అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలో వస్తుందని అందుకోసం దేశవ్యాపితగా యువత, విద్యార్థులు, మహిళలు, కార్మికులు, రైతుల ప్రయోజనం కోసం మేనిఫెస్టో రూపొందించడం జరిగిందన్నారు. నెల్లూరు జిల్లాలో అభివృద్ధి విషయంలో కాంగ్రెస్‌పార్టీకి స్పష్టమైన అవగాహన ఉందన్నారు. 11 అంశాలనకు సంబంధించి తమ మేనిఫెస్టోలో పొందుపరిచా మన్నారు. 2008లో అప్పటి యుపిఎ ఛైర్మన్ సోనియా గాంధీ కృష్ణపట్నం పోర్టును జాతికి అంకితం చేశారని, అది ఇప్పుడు అనేక ఒడిదిడుకుల్లో ఉందని దానికి పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. ,చెన్నయ్- బెంగుళూరు ఇండస్ట్రీయల్ క్యారిడార్‌ను కొచ్చి వరకు పొడిగిస్తామన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. నెల్లూరు జిల్లాలోని అటవీ ప్రాంతాలు, సముద్రతీర ప్రాంతాల్లో ఛీప్ ఆధారిత పరిశ్రమలు తీసుకురాడానికి కృషిచేస్తామన్నారు. జిల్లాలో వరి, ఆక్వా ఉత్పత్తులు అధికంగా ఉన్నాయని, ఎగుమతులు, దిగుమతులకు అనువుగా కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. ఎల్ఎన్‌టి దిగుమతులకు చర్యలు తీసుకుంటామని, దుగరాజుపట్నం తీరంలో కేంద్ర ప్రభుత్వం మెరైన్ సైన్స్, ఇంజినీరింగ్ అధ్యయానికి ఉపయోగపడే ఇన్‌స్టిట్యూషన్ ప్రారంభిస్తామన్నారు. ఆత్మకూరు ఇండస్ట్రీయల్ క్యారిడార్ ప్రాంతంలో పరిశ్రమలు తీసుకు రావడంతోపాటు, అక్కడ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. కోవూరు ప్రాంతంలో కోవూరు షుగర్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించడానికి తమ ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. ఉదయగిరిలో పర్యటన ప్రాంత అభివృద్ధికి తాము కృషిచేస్తామన్నారు. జిల్లాలో అసంతృప్తిగా ఉన్న పరిశ్రమలను తిరిగి ప్రారంభి స్తామన్నారు. పెన్నా బ్యారేజ్‌ను పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి చేసి జిల్లా ప్రజలకు అందిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే నెల్లూరు ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు రాజేష్ లిలోతియా, శివాజీరావు మోషా,తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : కాకర్ల

మొదటి పేజీ తరువాయి : ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్, కంభం విజయరామిరెడ్డిలు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కారణజన్ముడని ఆయన ప్రజల కోసం పుట్టిన ఛత్రపతి అన్నారు. ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి చెందాలి అంటే డబల్ ఇంజన్ ప్రభుత్వం రావాలన్నారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం ఉంటే కేంద్రం ద్వారా వచ్చే నిధులతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయ వచ్చన్నారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలి అంటే ఇక్కడ కాకర్ల సురేష్ గెలవాలి అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఉదయగిరి ముద్దుబిడ్డలు ఉదయగిరి గడ్డ పౌరుషం చూపించి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు. ఉదయగిరి అభివృద్ధి కోసం తాను కన్న కలలు సహకారం కావాలంటే మీ అందరుఆశీర్వాదం అందించాలని ఉమ్మడి మేనిఫెస్టో గురించి వివరించారు. ప్రత్యర్థిగా ఉన్న మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఓటర్లను బెదిరిస్తున్నారని మీ బెదిరింపులకు ఇక్కడ ఎవరు భయపడరని తెలిపారు. ఉదయగిరి ఎవరి జాగీరా కాదని, తెలియజేశారు. 13న జరగనున్న ఎన్నికల్లో ఉమ్మడి ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకర్ల సురేష్ అనే తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడేది సిపిఎం

మొదటి పేజీ తరువాయి

సిపిఎం కార్యకర్తగా ఉంటూ, నాయకుడుగా వ్యవహరిస్తూ కౌన్సిలర్‌గా డ్రెయినేజీ, తాగునీటి సమస్యలవంటివి అనేక ప్రజాసమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేసిన మూలం రమేష్ నగర అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్నారన్నారు. ఆయన ఎన్నికల గుర్తు సుత్తికొడవలి నక్ష్యత్రం, మాజీ కలెక్టర్ కె.రాజు కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి హస్తం గుర్తులపై ఓటేయాలని పిలుపునిచ్చారు.

నగర అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న అభ్యర్థి మూలం రమేష్ మాట్లాడుతూ కపాడిపాళెం ప్రాంతంలో అర్లప్ప ఉన్న సమయంలో స్థానిక సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలు చేయడమే కాకుండా జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయేందుకు కృషి చేశారన్నారు. అదే విధంగా పేరిరాయప్ప సైతం కమ్యూనిస్టు ఉద్యమం జిల్లాలో బలపడేందుకు ఎంతో కృషి చేశారన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే అర్లప్ప, పేరిరాయప్పల సేవలు ఎన్నటికి మరువలేమన్నారు. అర్లప్ప సిపిఎం నగర కార్యదర్శిగా వ్యవ హరించిన సమయంలో నిరుపేదల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తూ అతిసామాన్యమైన జీవితాన్ని గడిపారన్నారు. 54 డివిజన్లలో అధికార పార్టీకి చెందిన అభ్యర్థులను కార్పొరేటర్లుగా గెలుపొందినప్పటికీ ఏనాడు కౌన్సిల్ సమావేశంలో ప్రజాసమస్యలపై చర్చలు చేసిన పాపాన పోలేదన్నారు. గతంలో సిపిఎం కౌన్సిలర్లు ఉన్న సమయంలో కౌన్సిల్ సమావేశాల్లో పలు సమస్యలను అజెండా చేర్చి చర్చలు నిర్వహించి పరిష్కారం తీసుకొచ్చామన్నారు. అందులో ముఖ్యమైనవి విజయమహల్ రైల్వే గేటు వద్ద బాక్స్ టైప్ బిడ్జి, చిల్డ్రన్స్ పార్కు, ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం పార్కు, తాగు నీటి సమస్య వంటివి అనేకం పరిష్కరించుకున్నామన్నారు. జిల్లాలో ఉన్న ఏకైక ప్రభుత్వ పరిశ్రమ జెన్కో ఉంటే దానిని ప్రయివేటీకరణ చేసేందుకు వైసిపి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సమయంలో వ్యతిరేకించి పోరాటం చేసి ప్రయివేటీకరణ అడ్డుకున్న పార్టీ సిపిఎం మాత్రమే అన్నారు. నగరంలో మే 13వ తేదీన జరగబోవు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానానికి ఎన్నికల్లో ధనవంతులు పోటీ చేస్తున్నారన్నారు. నగదు, మద్యం విచ్చలవిడిగా పంపిణీ చేయడమే కాకుండా , మరి కొంత మంది పార్టీలు మారుతూ సొంత లాభం కోసం పనిచేసేవారు ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారన్నారు. అటువంటి సమయంలో ప్రతినిత్యం ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తూ ప్రజాపక్షాన నిలిచే సిపిఎం ఈ సారి అసెంబ్లీ స్థానానికి తనను అభ్యర్థిగా నిలిపిందన్నారు. తన ఎన్నికల గుర్తు సుత్తికొడవలి నక్ష్యత్రం పై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అదే విధంగా పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ కలెక్టర్ కె.రాజు ఎన్నికల గుర్తు హస్తంపై వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, ఎం.పుల్లయ్య, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రషీద్ , ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు అనీల్, పలువురు సిపిఎం నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

నగరంలోని 6,42,15, 40,10,11,14వ డివిజన్లలో కొండా ప్రసాద్, ఎన్.మాలకొండయ్య, ఖలీల్, తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. 49,50 డివిజన్లో అల్లాడి గోపాల్, ఆలూరు తిరుపాలు, గండవరపు శ్రీనివాసులు, జి సుధీర్, శ్రీపతి వెంకయ్య, పామంజి మనీ, గండవరపు బుజ్జయ్య, నూకల పాటి నాగరాజు. ఫేక్ కాలేషా, ఎండి సర్దార్, ఒట్టూరు సీనయ్య, బిల్లా రఘురామయ్య తంబి రమణయ్య, మద్దిశెట్టి సురేష్, టి నారాయణ, మస్తానయ్య, శ్యామ్ రావు, శేషయ్య పాల్గొన్నారు.

పోటాపోటీగా ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-గుడ్లూరు : ఎన్నికల తేదీ దగ్గరపడే కొద్దీ టిడిపి, వైసిపి అభ్యర్థులు ప్రచారం పోటా పోటీగా సాగిస్తున్నారు. వైసిపికి పట్టు ఉన్న గుడ్లూరు మండలం ఈసారి ఎన్నికల్లో ఎటు మొగ్గ చూపుతుందో అంతుపట్టడం లేదని రాజకీయ విశ్లేషకులు కొందరు భావిసు _న్నారు. కందు కూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు గుడ్లూరు మండలంలో ముందస్తుగా ఇంటింటి ప్రచారం చేశారు. వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ స్థానిక కళ్యాణ మండపంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి తన విజయానికి కృషి చేయాలని పరిచయాలతో సరిపెట్టు కున్నారు. అనంతరం రాజకీయ పరిస్థితులు సానుకూలంగా ఉండడంతో ఇరు పార్టీల వారు ప్రచారం ముమ్మరం చేశారు. ఎన్నికల్లో గెలుపు తమదంటే తమదని ఇరు వర్గాల కార్యకర్తలు ధీమాగా ఉన్నారు. ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి అనుచరులు కొందరు పారా జనార్ధన, చెరుకూరి సూర్యనారాయణ తదితరులు టిడిపి తీర్థం పుచ్చుకోవడంతో బుర్రా మధుసూదన్ యాదవ్ పరిస్థితిని గమనించి ఎక్కువ నష్టం జరగకుండా నివారణ చర్యలు చేపట్టాడు. వైసిపి అభ్యర్థి బుర్రా ఆదివారం సాయంత్రం గుడ్లూరు కి చేరుకొని ఎస్సీ కాలనీలో పర్యటించారు. అనంతరం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న బుర్రా

ముస్లిం కాలనీకి చేరుకొని ప్రచారం చేయడంతో పది కుటుంబాలకు చెందిన ముస్లిములు వైసిపిలో చేరారు. మండలంలోని రాళ్లపాడు ,దప్పడంపాడు గ్రామాల్లో విస్తతంగా పర్యటించి స్థానిక నాయకులతో చర్చలు జరిపారు. తనకు అనుకూలంగా మార్చుకోవడంతో ఇరు వర్గాల మధ్య పోటీ రసవత్తంగా మారింది. మరోవైపు సిపిఎం మద్దతుతో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సయ్యద్ గౌస్ మొహిద్దీన్‌కు గుర్తింపు లభించింది.

ఆత్మకూరులో కాంగ్రెస్‌ది ఘన చరిత్ర..!

మొదటి పేజీ తరువాయి

వేల మెజార్టీతో గెలిచారు. 1985లో జరిగిన ఎన్నికల్లో బి. సుందరరామిరెడ్డి (కాంగ్రెస్) బిజెపి అభ్యర్థి ఎం. వెంకయ్య నాయుడుపై కేవలం వెయ్యి ఓట్లతో విజయం సాధించారు. 1989లో బి. సుందరరామిరెడ్డి (కాంగ్రెస్) బిజెపి అభ్యర్థి కె. అంజనేయరెడ్డిపై కేవలం 334 ఓట్లతో గెలిచారు. 1994లో లక్ష్మయ్యనాయుడు (టిడిపి) కాంగ్రెస్ అభ్యర్థి బి. సుందరరామిరెడ్డిపై విజయం సాధించారు. 1999లో జరిగిన ఎన్నికల్లో బొల్లినేని కృష్ణయ్య (కాంగ్రెస్) టిడిపి అభ్యర్థి కొమ్మి లక్ష్మయ్య నాయుడుపై కేవలం 2,069 ఓట్లతో గెలిచారు. 2004లో టిడిపి టికెట్ ఇవ్వకపోవడంతో కొమ్మిలక్ష్మయ్య నాయుడు ఇండిపెండెంట్‌గా పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో బొల్లినేని కృష్ణయ్య (బిజెపి) పై 4397తో విజయం సాధించారు. 2009లో ఆనం రామనారాయణరెడ్డి (కాంగ్రెస్) టిడిపి అభ్యర్థి కొమ్మి లక్ష్మయ్యనాయుడుపై 18,644 ఓట్లతో ఘన విజయం సాధించారు. 2014 ఎన్నికల సమయానికి మేకపాటి కుటుంబం ఆత్మకూరు రాజకీయాల్లోకి వచ్చింది. మేకపాటి గౌతమ్‌రెడ్డి (వైసిపి) టిడిపి అభ్యర్థి గూటూరు కన్నబాబుపై 31,412 ఓట్లతో ఘన విజయం సాధించారు. పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్న గౌతమ్‌రెడ్డి మరణించారు. ఆయన సోదరులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఎంఎల్ఎగా ఎన్నికయ్యారు. ప్రస్తుత ఎన్నికల్లో వైసిపి నుంచి మేకపాటి విక్రమ్‌రెడ్డి, టిడిపి నుంచి ఆనం రామరానాయణరెడ్డి, కాంగ్రెస్ నుంచి చేవూరు శ్రీధర్‌రెడ్డి పోటీలో ఉన్నారు. ప్రజలు ఎలాంటి తీర్పు ఇస్తారో చూడాలి.

పోస్టల్ బ్యాలెట్ జోరు..!

మొదటి పేజీ తరువాయి పోస్టల్ పోలింగ్‌ను పరిశీలించారు. కోవూరు జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, నగరంలోని డిసిఆర్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలను పరిశీలించారు. నెల్లూరు విఆర్ లా కాలేజీ, వెంకటాచలం క్యూబా కాలేజీలోనూ ఆయన కేంద్రాలను పరిశీలించారు. అధికారులను పలు సూచనలు చేశారు. 8 వతేదీ సాయంత్రం 6 గంటలలోపు మొత్తం పోస్టల్ బ్యాలెట్ నమోదయ్యేలా చర్యలు తీసు కోవాలని, ఉద్యోగస్తులు తమ ఓటు హక్కును పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కోరారు



పోలింగ్ కేంద్రాలలో తనిఖీ

ప్రజాశక్తి -నెల్లూరు :విద్యుత్ శాఖ సూపరి ంటెండింగ్ ఇంజినీర్ వి.విజ యన్ నగరంలోని పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరాకు తీసుకుంటున్న చర్యలపై తనిఖీ చేసి పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరు గుతున్న ఫెసిటిలేషన్ కేంద్రాలను సందర్శిం చారు. డికె డబ్ల్యూ కళాశాల విఆర్ లా కాలేజ్ వెళ్లి విద్యుత్ సరఫరా పై సంబంధిత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అసిస్టెంట్ ఇంజనీర్ అడిగి తెలు సుకున్నారు. వారు మాట్లా డుతూ పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరాకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నెల్లూరు నగర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



టిడిపిలోకి ఆహ్వానిస్తున్న ఇంటూరి

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో వైసిపికి చెందిన ఆ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు షాక్ ఇచ్చారు. వారంతా వైసిపిని వీడి నియోజకవర్గ కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు. నవులూరి రవీంద్ర, మార్నేని వెంకటేశ్వర్లు, ఓరుగంటి చిన అంకయ్య, వెన్నపూస చెన్నారెడ్డి, గద్దె లక్ష్మీనారాయణ, వెన్నపూస కష్ణారెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, మరి కొంతమంది చేరారు. పార్టీ కండువ వేసి వీరిని తెలుగుదేశంలోకి ఆహ్వానించారు. మండల పార్టీ అధ్యక్షుడు వేముల గోపాలరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్ర మంలో గ్రామ పార్టీ అధ్యక్షులు స్వర్ణ చిన్న, పార్టీ నాయకులు అంగులూరి చినకొండయ్య, నవులూరి చెంచురామయ్య, విశ్వనాధపురం సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు, చుండూరి బ్రహ్మయ్య, బాసం వెంగయ్య, తిరుపాలు, ఆవుల మల్లికార్జున, మండల తెలుగు రైతు అధ్యక్షుడు ఎం రామారావు ఉన్నారు.

కొనసాగిన పోస్టల్ బ్యాలెట్

ప్రజాశక్తి-నెల్లూరు :సార్వత్రిక ఎన్నికలు 2024 కు సంబంధించి 117- నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం, పార్లమెంట్ కు సంబంధించి ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా రెండవ రోజు ఓటు హక్కును డి.కె. మహిళా కళాశాల యందు వినియోగించు కొంటున్నారు. ఇందు లో భాగంగా ఈ కళాశాల ప్రాంగ ణంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాన్ని అదనపు కమిషనర్ శర్మద, ఏ.ఆర్.ఓ. దేవి కుమారి సోమవారం పర్యవేక్షి స్తున్నారు. ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ వినియోగిం చుకునే దానికి వచ్చిన ఉద్యోగులకు పై ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును అవస రమైన వారు సద్వినియోగం చేసుకోవాని అద నపు కమిషనర్ సూచించారు .మేనేజర్ ఇనా యతుల్లా, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

Format C-1

FOR POLITICAL PARTY TO PUBLISH IN WEB SITE, NEWS PAPERS, TV

DECLARATION ABOUT CRIMINAL CASES

As per the judgement dated 25th September, 2018 of Honourable Supreme Court in WP (Civil) No.536 of 2011. (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : **MEKAPATI RAJA GOPAL REDDY**
2-23 A, Bramhanapalli, Marripadu Mandal,
SPSR Nellore District.

Name of the Political Party : **YUVAJANA SRAMIK RYTHU CONGRESS (YSRCP)**

Name of the Election : **APLA, 123-UDAYAGIRI**

Name of the State : **ANDHRA PRADESH.**

I, **MEKAPATI RAJA GOPAL REDDY,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

Sl. No.	Cr.No.	Sec of Law	Police Station	Present Status
1.	Cr No. 51/2015 Dated 13-04-2015	Under Section 304 (A) IPC	Dagadarthi Police Station SPSR Nellore District	The Matter pertains to an accidental death (Electric Shock) of a daily wage laborer hired by Prasad. Prasad was a Subcontractor to M/s VDB Projects. A Police case was registered against Prasad (A-1) and Mr. Prabhakar Reddy, Site Manager, VDB Projects. (A-2) The police initially filed Charge Sheet aginst A1 and A2 under 304 (A) IPC in CC No. 499 of 2015 In 2017 VDB Projects Pvt Ltd. Represented by Mekapati Rajagopal Reddy was impleaded as A3 in CC 104 of 2017 The matter is being Contested.
2.	Cr No. 184/2012	Under Section 420, 452, 506 & Section 34 of IPC	II Town Police Station Nellore	This case is based on a private complaint filed by Mr. K.V Sanath Kumar Reddy Under section 190 of Cr. P.C Read with 420, 452, 506 & Section 34 of IPC seeking to refer his complaint filed to the police authorities for investigation U/Sec 156 (3) of Cr. PC and deal with accused according to law for the offences punishable U/sec 420. The police in their report have stated that the subject matter of the complaint is civil dispute in nature and also time bared. The complainant filed protest petitions Vide CF No.1318/2014 The case taken cognizance by Hon'ble IInd AJFMC at Nellore Vide CC No.95/2016 and Renumbered vide New CC No.49/2018 after being transferred to Hon'ble Judge, Spl. Court for Trial of cases relating to Elected MP's and MLA's A Squash petition has been filed U/Sec 482 of High Court of Judicature at Hyderabad for the state of Telangana and the state of Andhra Pradesh vide Crl.M.P. No.6197/2017 in Crl.M.P No. 6082/2017 and the Hon'ble court stayed the matter and the case is pending before Hon'ble High court of Andhra Pradesh.
3.	Cr No. 0289/2018	Under Section of 482, 420 of IPC	Puttenahalli Police Station, Bengaluru, Karnataka	The matter relates to contractual disputes between M/s VDB Projects and Zabulon Athisayam. A private complaint was filed by Mr Zabulon Athisyan under section of 420 of the IPC. M/s VDB Projects Pvt Ltd approached highcourt of Karnataka and filed CRLP.3389/2019.The Hon'ble High court of Karnataka stayed the proceedings in Cr No 0289/2018. The matter is pending.
4.	CC NI 10513/2022	Under Section 138 and 142 of N.I. Act	VIII Metropolitan Magistrate Hyderabad	The matter relates to Payment through Cheques according to terms of Supply contract between K.Venkateswar Rao & Company and M/s VDB Projects Pvt Ltd. The allegation of petitioner are denied and the matter is being contested
5.	CC 51385/ 2015	Under Section 138 and 142 of N.I.Act	Judicial Magistrate of 1st Class, Kovur	The matter relates to Payment through Cheques according to terms of Civil contract between P.Krishna Reddy and M/s VDB Projects Pvt Ltd. The allegation of petitioner are denied and the matter is being contested.

(B) Details about cases of conviction for criminal offences

Sl.	Name of the court & Date (s) of orders	Description of Offences (s) & punishment imposed	Maximum punshment imposed
	Not Applicable	Not Applicable	Not Applicable

Sd./- **MEKAPATI RAJA GOPAL REDDY**
MLA CONTESTING CANDIDATE, UDAYAGIRI -123
SPSR NELLORE DISTRICT.



షర్మిల సభ విజయవంతంకు అభినందనలు

ప్రజాశక్తి-కోవూరు:ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ అధిష్టానం మేని ఫెస్టోను విడుదల చేసిం దని కోవూరు కాంగ్రెస్ అభ్యర్థి నారపరెడ్డి కిరణ్ కుమార్ ఆవిష్కరణ చేశారు. .పుచ్చల పల్లి సుం దరయ్య భవన్‌లో సోమవారం జరిగిన ప్రెస్ మీట్లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌కు పూర్వ వైభవం వస్తుందన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఎంపి అభ్యర్థిగా కొప్పుల రాజునూ గెలిపించి కాంగ్రెస్ అధికారం లోకి వస్తే చెప్పిన పతకాలు అన్నీ అమలు చేస్తామని చెప్పారు. కోవూరులో జరిగిన షర్మిల ఎన్నికల యాత్ర ను విజయవంతం చేసిన నాయ కులకు, కార్యకర్తలకు, అభిమా నులకు అందరికి అభినందనలు తెలిపారు. కార్యక్ర మంలో విడ వలూరు కాంగ్రెస్ అధ్యక్షులు గంధం సుబ్బయ్య, బుచ్చి, కొడవలూరు రాష్ట్ర ఎస్‌సి సెల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మధు తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలు

ప్రజాశక్తి-మనుబోలు

కేంద్ర బృందం తనిఖీలకు వస్తుందని జాగ్రత్తగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య హెచ్చరించారు. జూన్‌లో కేంద్ర బృందం మనుబోలు వైద్యశాలను తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో వారు సోమవారం ఆస్పత్రిని పరిశీలించి తగిన సూచనలు సలహాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ వైద్యశాలలో రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలన్నారు. ఏయే గ్రామాల్లో విజిట్ చేసి ఉన్నారో ఆ వివరాలను నమోదు చేయాలన్నారు. కేంద్ర బృందం పరిశీలనకు వచ్చే సమయానికి అంత సిద్ధంగా ఉండాలన్నారు.



ప్రచారం చేస్తున్న దృశ్యం

బీసీల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అద్భుతంగా ఉందని, టీడీపీ అధికారంలో రాగానే బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు 50 సంవత్సరాలకే రూ.4వేలు పెన్షన్‌తో పాటు బీసీల సంక్షేమానికి లక్షా 50 వేల కోట్లు ప్రత్యేక నిధులు అందిస్తారని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 51, 6వ డివిజన్లో నారాయణ సోదరి వల్లి తో కలిసి ఆమె సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నెల్లూరు నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నారాయణను, ప్రజాసేవలోని పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేకించి క్రిస్టియన్లకు శ్మశాన వాటికకు స్థలాలను కేటాయించి, జరుసైలం యాత్రకి సహాయం చేస్తారని, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తారన్నారు. పొదుపు సంఘాల వారికి పది లక్షల వరకు రుణాలు అందిస్తామని చెప్పడంతో, పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలు ఎంతో ఆనందంగా ఉన్నారనీ, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలు మహిళలకు పేదలకు అందరికీ ఉపయోగపడేలా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో రూపొందించారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే నగరంలో నారాయణ ఇల్లు లేని ప్రతి పేదవాడికి పిలిచి మరి ఇళ్లను అందించి సొంతింటి కలను సాకారం చేస్తారన్నారు. నెల్లూరు నగరాన్ని ఒక హైటెక్ సిటీ గా రూపొందించాలన్న గొప్ప సంకల్పంతో ఉన్నారన్నారు.రానున్న ప్రభుత్వంలో బలమైన ప్రాతినిధ్యం ఉండేలా ఎంపిగా విపిఆర్ ని ఎమ్మెల్యేగా నారాయణలను మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో, సైకిల్ గుర్తుపై ఓట్లేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.



ప్రచారం చేస్తున్న ఆదాల

'ఆదాల' రోడ్ షో..!

ప్రజాశక్తి -నెల్లూరు :మహిళలకు అమలు కాని హామీలిచ్చి మోసం చేసిన దగాకోరు చంద్రబాబు నాయుడు అని నెల్లూరు రూరల్ వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. సోమవారం సాయంత్రం వైసిపి రూరల్ ఎంఎల్ఎ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఎన్నికల రోడ్ షో నిర్వహించారు. రూరల్ నియోజకవర్గ పరిధిలోని 25వ డివిజన్ బుజ బుజ నెల్లూరు ఏరియాల్లో పర్యటించారు. పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి వైవి రామిరెడ్డి, డివిజన్ ఇన్చార్జి షేక్ నవాబ్ జాన్, డివిజన్ పరిశీలకులు ఏఎంసీ చైర్మన్ కోటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు బద్దేపూడి రవీంద్ర, శ్రీహరి యాదవ్, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, షేక్ ఖాదర్ భాషా, షేక్ అమీర్జాన్, దాసరి లావణ్య, నియోజక వర్గం పరిశీలకులు సుధాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి లంక రామశివారెడ్డి ఉన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-వెంకటాచలం

వేదాయపాలెంలోని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కార్యాలయంలో సోమవారం మండలంలోని చెముడుగుంట, కంటేపల్లి, ఎగువమిట్ట గ్రామాల నుంచి 58 కుటుంబాల వారు టిడిపిలో చేరారు. చెముడుగుంట వైసిపి కీలక నాయకుడు కుంకాల శ్రీనివాస్ యాదవ్ మరికొందరు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తనయుడైన సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇద్దరికి సమక్షంలో వైసీపీని వీడి టిడిపిలో చేరారు. వీరందరికీ సోమిరెడ్డి చంద్రమోహన్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో మే 13 జరిగే ఎన్నికల్లో సర్వేపల్లి లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
మంగళవారం 7 మే 2024



సార్వత్రిక సంగ్రామం

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కావలి రూరల్

మండల పరిధిలోని గౌరవరం, భట్లదిన్నె, చెంచుగానిపాలెం, బుడమ గుంట, తదితర గ్రామాల్లో సోమవారం కావలి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొదలకూరు కళ్యాణ్ విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి రూరల్ ప్రాంతంలో కనీసం అభివృద్ధి లేదని ప్రజల మౌలిక వసతులైన రోడ్లు కరెంటు తాగునీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. కావలి నియోజకవర్గంలో దోపిడీ, అవినీతి తప్ప అభివృద్ధి లేదన్నారు. రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు రాష్ట్ర ప్రయోజనాలకు ద్రోహం చేసి కేంద్రంలో బిజెపి తొత్తులుగా మారారని తెలిపారు. వీరికి ఓట్లు వేస్తే బిజెపికి వేసినట్లేనని అన్నారు. దేశం అభివృద్ధి కావాలంటే, కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. భారతదేశంలోని లౌకిక వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఇండియా వేదికగా ఏర్పడి ఈ ఎన్నికల పోటీ చేస్తుందన్నారు. 13వ తేదిన జరగబోయే ఎన్నికల్లో ఎంఎల్ఎగా తనను, నెల్లూరు ఎంపీగా మాజీ కలెక్టర్ కొప్పుల రాజును గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో ఇండియా వేదిక సభ్యులు సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, కరవది భాస్కర్, గోసాల రవికాంత్, కాంగ్రెస్ నాయకులు రవీంద్ర, గురవయ్య, వీర బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అభ్యర్థి పొదలకూరు కళ్యాణ్ ఎన్నికల ప్రచారం

టిడిపిలోకి పలువురు చేరిక

ప్రజాశక్తి-వరికుంటపాడు



మండలం లోని రామాపురం పంచాయతీకి చెందిన పలువురు వైసిపి నాయకులు టిడిపి మండల కన్వీనర్ చండ్ర మధుసూదన్ రావు నాయకత్వంలో ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సేవకులైన నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ సేవలకు ఆకర్షితులమై వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. వారందరికీ ఉదయగిరి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డిలు తెలుగుదేశం కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

వైసిపిని వీడి టిడిపిలో చేరినవారు..

సిహెచ్.శేషగిరి, వై.మాల్యాద్రి, వై.వెంకటేశ్వర్లు, ఎ.మాల కొండయ్య, పి.చైతన్య, ఎ.నరసింహా రావు, ఎస్.మధు, ఎస్.పురుషోత్తం, యాదగిరి లక్ష్మీనారాయణ, ఎ.మాధవ, తాడిబోయిన మధు, తదితరులున్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి నాగేంద్ర, మండల, గ్రామ నాయకులు తదితరులున్నారు.




సాయిపేటలో వైసిపి బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-కొండాపురం

మండలంలోని సాయిపేట పంచాయతీలో సోమవారం వైసిపి నాయకులు ఉన్నం నవీన్ సోమనేని రాజేంద్రప్రసాద్ కోనేటి అంకబాబు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తనకి పెట్రోల్ బంకు దగ్గర నుండి ఎస్‌టి బిసి కాలనీ సాయి పీఠం మెయిన్ అంబేద్కర్ కాలనీ మీదుగా అరుంధతీయ వాడ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గం అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి మేనల్లుడు శేఖర్ రెడ్డి, జబర్దస్త్ ప్రేమ్ రింగ్ రియాజ్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13వ తేదీ జరిగే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పొన్నం రోశయ్య, అన్న వెంకటేశ్వర్లు, పూండ్ల సురేష్, మహబూబ్ బాషా, షరీఫ్, పోతనబోయిన తిరుమల, ఉన్నం నరసింహులు, దామానాయుడు పాల్గొన్నారు.

పేదల ప్రగతికి కృషి

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్ : గత ఐదు సంవత్సరాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించి వారి ప్రగతికి ప్రతిరూపంగా నిలిచారని వైసిపి నాయకులు న్యాయవాది నందా ఓబులేసు అన్నారు. సోమవారం నల్లపురెడ్డి ఎస్‌సి కాలనీలో న్యాయవాది నందా ఓబులేసు ఆధ్వర్యంలో మేకపాటి విక్రమ్‌రెడ్డి, విజయసాయి రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో పేదల ఎదుగుదలకు జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎంతో దోహదపడ్డాయని, ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ సంక్షేమం అభివృద్ధి కొనసాగాలంటే రాబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి విక్రమ్ రెడ్డిని, విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో న్యాయవాది నంద ఓబులేసు, నిజమాల నరసింహులు, కొప్పోలు వెంకటేశ్వర్లు, ఆంద్ర కాంతారావు, ఆత్మకూరు వెంకటేశ్వర్లు నోసిన శ్యామ్, లింగంగుంట శ్రీనివాసులు, చప్పిడి కుమార్, దమ్ము రవి, దమ్ము వెంకటరమణ, సంకె హజరత్తయ్య, సంకె మహేష్, తదితరులు పాల్గొన్నారు.





నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- రూరల్ జె సిఎస్ కోఆర్డినేటర్ వల్లభనేని

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : జనం మెచ్చిన నేత జగనన్నను ఆశీర్వదించి మంచి మెజార్టీతో స్థానాల్లో గెలిపిస్తే సంక్షేమ పథకాలు ఇంటికి వస్తాయని ఆత్మకూరు రూరల్ మండల జెసిఎస్ కోఆర్డినేటర్ వల్లభనేని రాజేంద్ర నాయుడు అన్నారు. సోమవారం మండలంలోని వల్లభనేని రాజేంద్రనాయుడు ఆధ్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గం, ఆత్మకూరు రూరల్ మండలం, కరటంపాడు గ్రామ పంచాయతీలో గడప గడపకు తిరిగి విజయసాయి రెడ్డి, విక్రమ్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరు అభివృద్ధికి కృషి జరిగేనా..?

- ఆత్మకూరు అభివృద్ధి కోసం ఏం చేస్తారని అభ్యర్థులను ప్రశ్నించాలని
సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు పిలుపు

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

మున్సి పాలిటీ అభివృద్ధిపై శాసనసభ – పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులను ప్రశ్నించండి – స్పష్టమైన హామీ పొందాలని సిపిఎం ఆత్మకూరు పట్టణ కార్యదర్శి కొప్పోలు డేవిడ్ రాజు ప్రకటన ద్వారా తెలియజేశారు. దేశంలో – రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో వివిధ పార్టీలు అలివి గాని వాగ్దానాలతో ప్రజల ముందుకు వచ్చి ప్రచార ఆర్భాటంలో మునిగి తేలుతున్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీలోని ప్రజలు, ఓటర్లు అయినా మనము ఓటు వేసే ముందు పట్టణ అభివృద్ధిపై మౌలిక వసతులపై చర్చించి ప్రశ్నించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మున్సిపాలిటీ ద్వారా వివిధ పనులు ప్రజలపై వేసి ముక్కు పిండి వసూలు చేస్తున్న ప్రభుత్వం పట్టణ అభివృద్ధిపై దృష్టి సారించకపోవడంపై పోటీ చేసే అభ్యర్థులను మీ ఇళ్ల వద్దకు ప్రచారానికి వచ్చినప్పుడు నిలదీయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు తెలిపారు.

కొన్ని ముఖ్యమైన అంశాలు

1). ఆత్మకూరు మున్సిపాలిటీలో అనేక ప్రాంతాలలో డ్రెయినేజీ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే డ్రెయినేజీ సౌకర్యాన్ని కల్పించాలి.

2). ఆత్మకూరు పట్టణంలోని సోమశిల రోడ్డు సెంటర్ నుండి ఆర్‌టిసి డిపో వరకు నిలిచిపోయిన రోడ్డు విస్తరణ పనులను వెంటనే పూర్తి చేయాలి.

3). ఆత్మకూరు మున్సిపాలిటీ బస్టాండ్ ఆవరణంలో బస్ షెల్టర్ మున్సిపాలిటీకి దాఖలు పరచాలి. ప్రయాణికులకు మౌలిక వసతులు అయిన తాగునీరు, క్యాంటీన్, మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టాలి.

4). ఆత్మకూరు మున్సిపాలిటీలోని విలీన గ్రామాల్లో డ్రెయినేజీ, రోడ్లు, వీధిలైట్లు, తాగునీరు, మౌలిక వసతులు కల్పించాలి.

5). ఆత్మకూరు పట్టణంలోని కర్నూలు, అనంతపురం, కడప జిల్లాల బస్సులతోపాటు నెల్లూరు, డిపోల బస్సులు కూడా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి.

6). ఆత్మకూరు మున్సిపాలిటీలో అక్రమ లేఅవుట్లు యథేచ్ఛగా జరుగుతున్నాయి. మున్సిపాలిటీ ఆదాయానికి ప్రజలకు నష్టం వస్తున్నది అక్రమ లే ఓట్లను నియంత్రించాలి.

7). ఆత్మకూరు మున్సిపాలిటీలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలి.

8). ఆత్మకూరు మున్సిపాలిటీలో 19 వార్డులో ఏసీ కాలనీ దగ్గర నిర్మించిన పార్క్ వెంటనే పూర్తి చేయాలి.

9). ఎల్ఆర్‌పల్లి ప్రాంగణంలో ఎస్ఎంకె పార్కును పునరుద్ధరించి పార్కుగా కొనసాగించాలి. (పోస్టల్ డిపార్ట్‌మెంట్‌కు కేటాయింపును రద్దు చేయాలి.)

10). ఆత్మకూరు చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్ నిర్మించాలి. ఆ ప్రాంతంలో చెరువును సుంద్రీకరణ చేయాలి.

11). గురుకుల పాఠశాల వెనక భాగంలో అసంపూర్తిగా ఉన్న ఇండోర్ స్టేడియం తేడా మైదానం పూర్తిచేసి ప్రజలకు క్రీడాకారులకు అందుబాటులోకి తేవాలి.

12). ఆత్మకూరు పట్టణంలోనే నేతాజీ క్లబ్ ఉన్న టౌన్ హాలును ఆధునికీకరించి ప్రజలకు అందుబాటులోకి తేవాలి.

13).ఆత్మకూరు పట్టణంలోని గ్రంథాలయమునకు శాశ్వత భవనాన్ని నిర్మించి అన్ని వసతులతో లైబ్రరీని ఆధునికరించి ప్రజలకు అందుబాటులోకి ఉంచాలి.

14). టిడ్కో భవనాలలో నివాసం ఉన్న ప్రజలకు నివాస ప్రాంతంలోని వలంటీర్లను నియమించి ప్రభుత్వ పథకాలను అక్కడనే అందించాలి. రేషన్ సౌకర్యం కల్పించాలి. అంగన్‌వాడీ కేంద్రం నిర్మించాలి. మంచినీటి వసతి కల్పించాలి.

15). ఆత్మకూరు పట్టణంలోని ముస్లిం మైనార్టీలకు పడమటి వీధి పీర్లచావడి షాదీమంజిల్, ఈద్గా మైదానంలోని షాదీ మంజిల్‌లను పూర్తి వసతులతో ముస్లిం మైనారిటీ ప్రజలకు అందుబాటులోనికి తేవాలి.

పలుచోట్ల వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-సీతారామపురం



ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు చెప్పే మాటలను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు సీతారామపురం మాజీ జెడ్పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, మాజీ ఎంపిపి కల్లూరి జనార్దన్ రెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి సీతారామపురం మండలంలోని రంగనాయుడుపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ కల్లూరి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరిగి వైసిపి సంక్షేమ పథకాలను వివరిస్తూ డమ్మీ ఈవిఎం ప్యాడును చూపిస్తూ వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో మరో కొత్త అబద్ధపు ప్రచారానికి తెర లేపాడని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనే చట్టంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఎలక్షన్ కమిషన్ చంద్రబాబు, లోకేష్‌లపై కేసులు నమోదు చేయడం చూసామన్నారు. ముస్లిం సోదరుల రిజర్వేషన్‌ను యథావిధిగా కొనసాగించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నారని, ముస్లిం రిజర్వేషన్ల విషయంలో కేంద్రంతో పోరాటానికైనా వైసిపి సిద్ధంగా ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి చేయగలిగిన పనులను మాత్రమే మేనిఫెస్టోలో రూపొందించి ప్రజల ముందుకు వస్తున్నారని, చంద్రబాబు నాయుడు సాధ్యం కానీ హామీలను చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఎంపి విజయసాయిరెడ్డి నెల్లూరు ఎంపీగా అభ్యర్థిగా ఉండడం నెల్లూరు జిల్లా ప్రజల అదష్టమని రాబోయే ఎన్నికలలో నెల్లూరు ఎంపిగా విజయసాయిరెడ్డిని గెలిపించుకుంటే రాష్ట్రంలోనే అత్యంత అభివృద్ధి చెందిన జిల్లాగా నెల్లూరు నిలుస్తుందని, ఉదయగిరి ఎంఎల్ఎగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని గెలిపించుకుంటే జిల్లాలోని అభివృద్ధిలో మొట్ట మొదటి నియోజకవర్గంగా ఉదయగిరి నిలుస్తుందన్నారు. ప్రజల్లోకి ప్రచారానికి వెళుతుంటే ప్రజలే ఎదురు వచ్చి జగన్మోహన్ రెడ్డి వెంట మేముంటాము అని సమాధానం చెబుతున్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పిసి. అల్లూరు రాజు, జెడ్పిటిసి చెరుకుపల్లి రమణారెడ్డి, వైస్ ఎంపిపి నేలటూరి సారమ్మ, మాజీ ఎంపిపి నేలటూరి అబ్రహం, వైసిపి నాయకులు గాజులపల్లి వేణుగోపాల్ రెడ్డి, కల్లూరు రాజారెడ్డి, వంకెల సుధాకర్ రెడ్డి, దుగ్గిరెడ్డి వెంకటరెడ్డి, పాలకొలను వెంకటరెడ్డి, మౌలాలి, పానేం చంద్రమౌళి, పానెమ్ రమణయ్య, అబ్బి రెడ్డి, రోహిత్ రెడ్డి, బేరి భాస్కర్ రెడ్డి, కప్ప ప్రదీప్, దస్తగిరి, ఆదోని రమణయ్య, పిడుగు నవీన్, శ్రీహరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయపురి భేరి మోగించి మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పి సి అల్లూరు రాజు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం సీతారామపురంలోని పడమట వీధి, మెయిన్ బజార్, కోటవీది, వాడా వీధి లలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ మేనిఫెస్టోలో అదనంగా పొందుపరిచిన పథకాలు అదనపు లబ్ధిని తెలియజేస్తూ డమ్మి ఈవీఎం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ వైసిపి అభ్యర్థుల తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు చెప్పే కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. చంద్రబాబును ఆయన మిత్రపక్షాలు సైతం నమ్మరని తెలిపారు. కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మున్నా, వైసిపి నాయకులు కారంశెట్టి మహేష్, పిడుగు వెంకటసుబ్బయ్య, ఆకుల శ్రీను, ఆకుల వెంకటయ్య, కరంతుల్లా, పిడుగు నవీన్, శ్రీహరి, మంకెన శ్రీను, పిడతల ప్రభాకర్, మంకెన వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ఇందుకూరుపేట మండలంలోని జగదేవిపేట గ్రామంలో బట్టేపాటి నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి యువనాయకులు నల్లపరెడ్డి రాహిన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మేనిఫెస్టోను అందించి వైసిపి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నల్లపరెడ్డి కుటుంబం కోవూరు నియోజకవర్గ ప్రజలకు అంకితమన్నారు. ఏ గ్రామానికి వెళ్ళినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నా రన్నారు. కోవూరులో ఎంఎల్ఎగా ప్రసన్నకుమార్ రెడ్డి, ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి గెలుపు తథ్యమన్నారు. చరిత్రలో ఎప్పుడు లేని విధంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రజాసేవకుడు ప్రసన్న కుమార్ రెడ్డి అని తెలిపారు. ఎంఎల్ఎగా ప్రసన్న కుమార్ రెడ్డిని, ఎంపిగా విజయసాయి రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కూకటి వెంకట కృష్ణరెడ్డి, కుమార్ రెడ్డి, తాటి వెంకటరమణారెడ్డి, సుజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





ప్రజాశక్తి-ఎఎస్‌పేట : కావలి యడవల్లి గ్రామంలో నాయకులు, కార్యాకర్తలు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, ముమ్మరంగా సాగించిన ప్రచారం లో భాగంగా ఆత్మకూరు అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డికి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుబాకం.విజయసాయి రెడ్డికి ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. అయితా. వెంకటేశ్వర్లు నాయుడు, నెలపాటి శ్రీనివాసులు, కె.మనోహర్, ఎమ్.సారధి, జి.బాలయ్య, కె.శ్రీహరి, కె.వెంకటయ్య, జి.మురళి, ఎమ్.కిరణ్, బందా.చందు, శ్రీకాంత్, ఎ.సురేష్ ప్రచారంలో పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : సంక్షేమ పథకాల ప్రజలకు అండగా నిలిచిన సంక్షేమ రథసారథిని వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరో సారీ ఆశీర్వదించాలని ఆత్మకూరు జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, వైసిపి పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద రెడ్డి, మాజీ సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 22వ వార్డు పరిధిలోని నాయకులు కార్యకర్తలు కలిసి వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వైసిపి ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థిగా మేకపాటి విక్రమ్ రెడ్డిని, నెల్లూరు పార్లమెంటు వైసిపి ఎంపి అభ్యర్థిగా వేణుంబాక విజయసాయి రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు వల్లేపు వెంకటేశ్వర్లు, వల్లెపు తిరుపాలు, యనాదయ్య, వెంకటేశ్వర్లు, భాస్కర్, పట్టణ పార్టీ ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రశాంతిరెడ్డి గెలుపుతో అభివృద్ధి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట



వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గెలుపుతోనే నియోజక వర్గంలో అభివృద్ధి జరుగుతుందని కోవూరు నియోజకర్గం దళితనేత కొండా వెంకయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నిడుముసలి, ముదివర్తిపాలెం, కాలువమూల కండ్రిగ, నాగరాజుతోపు గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలకు టిడిపి మేనిఫెస్టోనీ అందించి వివరించారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన, దళిత కాలనీలలోని సమస్యలు తీరాలంటే టిడిపి ప్రభుత్వం రావాలన్నారు. ప్రజలంతా ప్రశాంతిరెడ్డిని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వేమిరెడ్డి దంపతుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఎన్నికల అనంతరం ప్రతి గిరిజన దళిత కాలనీలలోనీ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలోబ్రంహయ్య, మాల్యాద్రి, సురేంద్ర, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, ఉదయ్, బలా, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొద్దుకూరు మహేష్ మాదిగ, అంకయ్య, కూటమి అభ్యర్థులు తరపున ఎస్‌సి కాలనీలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత పలు కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వం మంజూరు చేసే సంక్షేమ పథకాలు రద్దయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దయిన పథకాలను తిరిగి ప్రవేశ పెడతామని చంద్రబాబు కూటమి మేనిపేస్టోలో పెట్టారన్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలు గూర్చి వివరించారు. మే 13న జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఆత్మకూరు అసెంబ్లీ అభ్యర్థిగా ఆనం రామనారాయణ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు తిరుపతి మాదిగ, వడ్లపల్లి రమణమ్మ, మందా నరేంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆనం కైవల్యా రెడ్డి ప్రచారం

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

కూటమి పార్టీల ఉమ్మడి అభ్యర్థుల గెలుపుతో రాష్ట్ర భవిష్యత్తుకు మంచి మలుపు అని ఆనం రామనారాయణ రెడ్డి కుమార్తె ఆనం కైవల్యా రెడ్డి అన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు ముస్తాపురం గ్రామంలో ఆనం కైవల్యా రెడ్డి, పార్టీ నాయకులతో కార్యకర్తలతో కలిసి గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల వారికి సూపర్ సిక్స్ పథకాలు అందజేస్తామని ప్రజలకు తెలియజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్రబాబు నాయుడు అమలు చేస్తారన్నారు. ఆత్మకూరు ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామ నారాయణరెడ్డిని, అలాగే ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆమెవెంట రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజా రెడ్డి, 22వ వార్డు కౌన్సిలర్ మాదాల శ్రీనివాసులు నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఆనం కైవల్యా రెడ్డి

‘ఆనం’ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని రాజుపాలెం, పల్లవోలు, సన్నువారిపల్లి, ఇర్లపాడు, చిలకపాడు, ఏపిలిగుంట పంచాయతీలలో ఆత్మకూరు టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి సోమవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ సోమశిల హైలెవెల్ కెనాల్ సాధనకు సాగు, తాగునీరుకు స్ఫూర్తినిచ్చింది తిక్కవరం గ్రామం అన్నారు. ప్రాజెక్టు సాధన కోసం పార్టీలకతీతంగా అందరూ కలసి వచ్చారన్నారు. మర్రిపాడు మండలానికి నీళ్ళు అందించేందుకు మొదట బద్వేల్ రిజర్వాయర్ నుండి తీసుకోమని కొందరు, వెలుగొండ నుండి ఉదయగిరి మీదుగా మండలానికి తీసుకువెళ్లాలని మరికొందరు చెప్పారన్నారు. కానీ వెలుగొండ మొదటి టన్నెల్ ఏడేళ్లయిన ఇప్పటికీ పూర్తి కాలేదని తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కావాలంటే ఇంకా పదేళ్లు పడుతుందన్నారు. సోమశిల ప్రాజెక్టు ద్వారా వచ్చే నీళ్లు తాగేందుకు మాత్రమే కావాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. మండలంలో 24 పంచాయతీలలో 80వేల జనాభాకు 2 టిఎంసిల నీళ్లు కావాలని ఆనాటి ముఖ్యమంత్రికి విన్నవించామన్నారు. తుఫాన్ వరదలు వచ్చినప్పుడు ఆదనపు నీరును ఉపయోగించుకుంటామని, 2టిఎంసిలకు బదులుగా 5 టిఎంసిలు నీళ్లు కావాలని ఆనాడు ముఖ్యమంత్రికి ఫైలు పంపామన్నారు. కష్టకాలంలో ఉన్నప్పుడు వ్యవసాయానికి నీరు అడగమని తాగునీరు మాత్రమే అడుగుతామని ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డికి చెప్పామని తెలిపారు. ఈ పథకం పూర్తవ్వడానికి రూ.1600 కోట్లు వెచ్చించి మొదటి ఫేజ్‌లో రూ.850కోట్లు పెట్టి టెండర్లు కూడా పిలిచామన్నారు. ఇతర దేశాల నుండి మోటర్లు పైప్‌లైన్లు దిగుమతి చేసుకోగా ప్రాజెక్టు పనులు మొదలుపెట్టాక దురదృష్టవశాత్తు రాష్ట్ర విభజన జరిగిందన్నారు. అన్ని పనులు సాఫీగా జరిగిపోతుందనుకున్న సమయంలో ప్రభుత్వం మారడంతో తరువాత వచ్చిన నాయకులు మొదలు పెట్టిన పనులు తాము చేయమనడంతో పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయన్నారు. మీ యొక్క ఆస్తులు మీ పిల్లలకు ఇవ్వాలనుకున్న వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన నల్లచట్టం వల్ల హరించబడ్డాయన్నారు. 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఓడిపోతున్నారనే భయంతో రాష్ట్ర ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. మహాకూటమి శక్తి వల్ల రాక్షస ప్రభుత్వం దిగిపోతుందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ పథకాలలో ప్రతి కుటుంబానికి సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్‌టిసి బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. అవ్వాతాతలకు నెలకు రూ.4వేలు ఇస్తూ ఏప్రిల్, మే, జూన్ నెలలకు రూ.1000లు కలిపి రూ.7వేలు పెన్షన్ ఇంటికి వచ్చి అందజేస్తామన్నారు. మెగా డిఎస్‌సి విడుదల చేసి, యువతకు ఉద్యోగవకాశాలు కల్పించి, నిరుద్యోగులకు భృతి కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుట్టం బ్రహ్మానంద రెడ్డి, సెంటల్ బ్యాంక్ మాజీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, బిజెపి నాయకులు ఆంజనేయ రెడ్డి, జనసేన ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జి నలిశెట్టి శ్రీధర్, టిడిపి మండలాధ్యక్షులు జనార్ధన్ నాయుడు, మాజీ సర్పంచ్ నారా యణ, వైసిపి నాయకులు మాడు పూరు చంద్రబాబు, గంగినేని వెంకటేశ్వర్లు, తిరుపతి, రమేష్, ఇర్లపాడు సర్పంచ్ గుర్రం శ్రీనివాస్ యాదవ్, నాగేశ్వరరావు, జనసేన నాయకులు చిన్నా, నాగరాజు, సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఆనం రామనారాయణరెడ్డి



మాట్లాడుతున్న ఎస్ మల్లి

పథకాలు ఎత్తివేతపై అవగాహన

ప్రజాశక్తి-బిట్రగుంట

జగనన్న నాయకత్వంలో దళిత గిరిజనులకు సంబంధించిన 27సంక్షేమ పథకాలను ఎత్తివేసిన సందర్భాన్ని పురస్కరించుకొని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ఆధ్వర్యంలో మండలంలోని కడనూతల గ్రామంలోని దళత కాలనీల్లో సోమవారం సంక్షేమ పథకాలు ఎత్తివేతపై ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఎస్.మల్లి మాట్లాడుతూ కాలనీల్లో ప్రజలకు వీటిపై చైతన్యం తీసుకొస్తున్నామని, దళిత గిరిజనులకు సంబంధించిన భూమి కొనుగోలు పథకం దాని ద్వారా ఎకరాకు 10లక్షలు ఇస్తూ భూమి పంపణీ చేసేవారని తెలిపారు. దానిని వైఎస్ఆర్ ప్రభుత్వం రద్దు చేశారని దాని వల్ల భూమిలేని నిరుపేదలుగా దళిత గిరిజనులు అయ్యారని తెలిపారు. అలాగే కులాంతర వివాహం చేసుకొన్న వారికి లక్ష రూపాయిలు ఇచ్చేవి కూడా రద్దు చేశారని తెలిపారు. పదోతరగతి పాసైన తర్వాత చదువుకొనేందుకు సంబంధించిన పథకాన్ని రద్దు చేశారని, యానాదులు చేపలు పట్టుకొనేదానికి సంబంధించిన సొసైటీలను రద్దు చేసి 217 జిఒ తెచ్చి స్థానిక వైసిపి నాయకులకు హక్కు కల్పించారని తెలిపారు. యానాదులకు వలలు, స్కూటీలు, చెరువులపై ఉన్న హక్కును తొలగించేవారని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులను గ్రామాలలోను రోడ్డులో ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులను వేరే పథకాలకు మళ్లించారని తెలిపారు. కాలేజ్‌ల్లో చదువుకొనే వారికి నెలకు రూ.7వేలు స్కాలర్ షిప్ ఇచ్చేవారని, గ్రూప్-1 సివిల్ సర్వీస్ కోచింగ్ తిరుపతి, విశాఖపట్టణం, విజయవాడ చదువుకొనే సెంటర్‌లను రద్దు చేసి అవి గాలికి వదిలివేసి పిల్లలను ఇంటికి పంపించి వేశారని తెలిపారు. బ్యాంక్‌ల ద్వారా ఎస్‌సి, ఎస్‌టి వారికి ఇచ్చే రుణాలను రద్దు చేశారని తెలిపారు. 1 నుండి 5వ తరగతి కార్పొరేట్ ఎస్‌సి, ఎస్‌టి పిల్లల పథకాన్ని రద్దు చేసి పిల్లలను ఇళ్ళకు పంపించి వేశారని తెలిపారు. మొత్తం 27 సంక్షేమ పథకాలను రద్దు చేసిన విషయాన్ని గ్రామగ్రామాన తెలియపరిచినట్లు తెలిపారు. మాధవి, జెడ్డా వాసు, శెట్టిపల్లి కొండయ్య, తిరుపతి, ఇంకా అనేకమంది పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో కలెక్టర్ తనిఖీ

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరిలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ విధులకు హాజరయ్యే సిబ్బందికి ఎన్నికల సంఘం ఓటు హక్కును వినియోగించు కోవడానికి ఫెసిటిలేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజక వర్గంలో ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి ఓటు హక్కును వినియోగించు కోవడానికి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఫెసిటీలేషన్ కేంద్రంలో 6 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గానికి సంబంధించి 2336 మంది పోస్టల్ బ్యాలెట్‌లను వినియోగించు కోనున్నారన్నారు. అనంతరం సమగ్ర ప్రభుత్వ వెనుకబడిన తరగతుల వసతి గృహంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల కమిషనింగ్‌ను, స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్, తహశీల్దార్ నెహ్రూ బాబు పాల్గొన్నారు.



ఉదయగిరిలో తనిఖీ చేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సార్వత్రిక ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా జరుగు తుందని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అన్నారు. సోమవారం ఆత్మకూరు పాలిటెక్నిక్ కాలేజీలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో పోలింగ్ విధులకు హాజరయ్యే సిబ్బందికి ఎన్నికల సంఘం ఓటుహక్కును వినియోగించు కోవడానికి ఫెసిటిలేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి ఓటు హక్కును వినియోగించు కోవడానికి పాలిటెక్నిక్ కాలేజీలో 6 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గానికి సంబంధించి 2,351 మంది పోస్టల్ బ్యాలెట్‌లను వినియోగించు కోనున్నారన్నారు. అనంతరం ఆంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల కమిషనింగ్‌ను, స్ట్రాంగ్ రూములను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మధులత, డి.ఎస్.పి. కోటారెడ్డి, తహశీల్దార్ శివ నాగిరెడ్డి పాల్గొన్నారు.



తనిఖీలు నిర్వహిస్తున్న తహశీల్దారు

ముమ్మరంగా వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి-మర్రిపాడు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును మండల తహశీల్దార్ సీతారావమ్మ వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేశారు. ఆమె మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నగదు, నగలు తరలిస్తే సీజ్ చేస్తామన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ.50వేలకు మించి తీసుకెళ్లొద్దని, పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే తప్పని సరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు.

లారీని ఢీకొన్న కారు

- ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి పిఎ దుర్మరణం
- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-సంగం

ఆగి ఉన్న లారీని కారు ఢీకొనడంతో ఒకరు దుర్మరణం చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈసంఘటన నెల్లూరు జిల్లా సంగం మండలంలోని సంగం కొండవద్ద సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. ఆత్మకూరు ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి పిఎ గాజుల ఫరూక్ (45) మరో ఇద్దరు నెల్లూరు నుంచి ఆత్మకూరు వెళ్లేందుకు కారులో బయల్దేరారు.కారు సంగం వద్దకు వచ్చేసరికి ఆగి ఉన్న లారీని అతి వేగంగా ఢీకొంది. దీంతో గాజుల ఫరూక్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న సిఐ రవి, ఎస్ఐ నాగార్జున రెడ్డిలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన ఇద్దరిని 108సహాయంతో ఆత్మకూరు వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'ఆనం'ను కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-మర్రిపాడు

మాజీ మంత్రి, ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిని అనంతసాగరం మండలం సీనియర్ వైసిపి నాయకులు అంబటి నారాయణ రెడ్డి మర్రిపాడులో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆనంతరం ఆయన ఆనంను శాలువాతో ఘనంగా సత్కరించారు.



నిర్లక్ష్యం అల్లుకుంటుంది..

- అల్లుకుంటున్నా.. పట్టించుకోరే..?

ప్రజాశక్తి-వరికుంటపాడు

విద్యుత్ స్తంభాలకు పిచ్చి మొక్కల తీగలు అల్లుకుపోతున్నాయి. దాంతో సక్రమంగా విద్యుత్ సరఫరా కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అల్లుకోకుండా సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. అయినా కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో విద్యుత్ స్తంభాలకు పిచ్చి మొక్కలు వేపుగా పెరిగి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. ఈ పరిస్థితి వరికుంటపాడు మండలం గొల్లపల్లి ఎస్‌సి కాలనీ సమీపంలో ప్రధాన రహదారి పక్కనే కనిపిస్తోంది. ఈ రోడ్డుపై నిత్యం వందలాదిమంది రాక పోకలు సాగిస్తుంటారు. సంబంధిత అధికారులు కూడా అటు వైపు వెళుతూ ఉంటారే కానీ అల్లుకున్న పిచ్చి మొక్కల తీగలను తొలగించాలని ఆలోచన రాకపోవడం వారి విధులపై ఎలాంటి శ్రద్ధ ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ స్తంభానికి అల్లుకున్న పిచ్చి తీగ మొక్కలను తొలగించి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా అందేలా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-జలదంకి

ఉదయగిరి నియోజకవర్గం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి గెలుపు కోసం కోడలు మేకపాటి శ్రియారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సోమవారం జలదంకి మండలంలోని అన్నవరం గ్రామంలో మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డితో కలిసి కరపత్రాలను పంచుతూ ప్రచారాన్ని కొనసాగించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ దామెర్ల దేవదాసు, గుమ్మడి రమేష్, నీలం హజరత్ , గోచిపాతల వెంకట కృష్ణయ్య, కృష్ణారెడ్డి, ఆలూరు లక్ష్మీనరసారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

విరువూరులో వడగండ్ల వాన

ప్రజాశక్తి-వరికుంటపాడు



నేలకొరిగిని చెట్లు

వరికుంటపాడు మండలంలో ఉరుములతో కూడిన కొద్దిపాటి వర్షం పడింది. కొన్ని గ్రామాలలో వడగండ్లు పడ్డాయి. నెల రోజులుగా మండుతున్న ఎండలతో అల్లాడుతున్న ప్రజలు ఈ కొద్దిపాటి వర్షంతో కొంతమేర ఉపశమనం పొందారు. విపరీతమైన ఎండలతో అల్లాడుతుండగా సోమవారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి మబ్బులు కమ్ముకున్నాయి. ఉరుములు మెరుపులు వడగండ్లతో వర్షం పడింది. విరువూరులో పడిన వడగండ్లను చూసి స్థానికులు చిన్న పిల్లలు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ వర్షం ఇంకా ఎక్కువ పడితే తప్ప వేడి తగ్గదన్నారు. ఈ వాతావరణం చల్లబడి చినుకులు పడుతుండడంతో చిన్నారులు ఇళ్ల నుంచి వచ్చి కేరింతలు వేసుకుంటూ ఉత్సాహంగా చిందులు తొక్కారు.

గాలివానకు నేలకొరిగిన చెట్లు..

మండలంలో సోమవారం సాయంత్రం ఒక్కసారిగా ఈదురు గాలులు, పెద్ద ఉరుములు, మెరుపులతో వర్షం పడింది. దాని ధాటికి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఇళ్ల ముంగిట వేసుకున్న పై కప్పు రేకులు లేచిపోయాయి. భారీ వృక్షాల కొమ్మలు విరిగి రోడ్డుమీద పడ్డాయి. విద్యుత్ తీగలు సైతం నేలకోరిగాయి. వర్షం బీభత్సం సృష్టించింది. అదే సమయంలో విద్యుత్తు లేకపోవడంతో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. అదే విద్యుత్ ఉండి ఉంటే పెను ప్రమాదం జరిగి ఉండేది. దాంతో కరెంటు కొంతసేపు అంతరాయం ఏర్పడింది. వర్షం మాత్రం మెండుగా పడి ఉంటే వాతావరణం చల్లబడేదని స్థానికులు అంటున్నారు.

ఫారుక్‌అలీకి నివాళులు

ప్రజాశక్తి-ఉదయగిరి



జిల్లా మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి కుటుంబ సభ్యునిగా ఉంటూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. సోమవారం ఆత్మకూరు నియోజకవర్గం మండల సంగంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దివంగత మంత్రి మేకపాటి విక్రమ్‌రెడ్డి పిఎగా మేకపాటి కుటుంబానికి అత్యంత ఆప్తులు గాజుల ఫరూఖ్‌అలీ దుర్మరణంపై ఇక పార్టీ కుటుంబ సభ్యులు కన్నీటి పర్వతలయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి మేకపాటి రాజ మోహన్ రెడ్డితో కలసి ఫరూఖ్ అలీ మృత దేహానికి నివాళులర్పించి తమ కుటుంబానికి అత్యంత ఆప్తుడు అని కోల్పోవడం అత్యంత భాదాకరమన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాలుగా తోడుగా ఉంటామని ఫరూక్ అలీ కుటుంబ సభ్యులకు తెలిపి వారి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ప్రజాశక్తి-సీతారామపురం : ఆత్మకూరు వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి వ్యక్తిగత సలహాదారు, మేకపాటి కుటుంబానికి అత్యంత ఆత్మీయుడైన గాజుల ఫరూఖ్ మృతదేహాన్ని నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు సీతారామపురం మాజీ జెడ్‌పిటిసి దుగ్గి రెడ్డి గురవారెడ్డి సందర్శించి నివాళు లర్పించారు. వివరాల్లోకి వెళితే ఆదివారం రాత్రి సంగం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాజుల ఫరూఖ్ మరణించారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు రామిరెడ్డి, వైసిపి నియోజక వర్గ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి కల్లూరి రాజారెడ్డి, పిడుగు నవీన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మతుడు ఫారూక్ ఆలీ మృతదేహాన్ని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి చెంచల బాబు యాదవ్ మాజీ శాసన సభ్యులు కంభం విజయారామి రెడ్డి పలువురు ఉపాధ్యాయులు స్వచ్ఛంద సంస్థలు ఉదయగిరి జిల్లా ఉద్యమ నాయకులు ఘన నివాళు లర్పించారు. సోమవారం జరిగిన కారు ప్రమాదంలో షేక్ గాజుల ఫారుక్ అలీ ఘటనా స్థలంలో మృతి చెందారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి మాజీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ మృతుడి స్వగృహానికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అతని మరణం ఉపాధ్యాయ వృత్తికి తీరని లోటు అని అన్నారు. పట్టణానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు స్వచ్ఛంద సేవా సంస్థలు ఉదయగిరి జిల్లా ఉద్యమ నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.



ఈవిఎంలపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని ఆర్లపడియ పంచాయతీలో వైసిపికి ఓటు వేయాలని డూప్లికేట్ ఈవిఎం ద్వారా గ్రామ ప్రజలకు సర్పంచ్ ముట్టుకుందు లక్ష్మీనారాయణ వైసిపి నాయకులు తిరుపతి రెడ్డి అవగాహన కల్పించారు. సోమవారం ఈవిఎంలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఫ్యాను గుర్తు నాలుగో నెంబర్ అని గ్రామాలలో ప్రతి కుటుంబంలో ఓటు ఉన్న వ్యక్తులతో ముందస్తుగా ఓటు వినియోగం పద్ధతులను వివరించి వారితో ఈవిఎంలపై ఓటు హక్కు వినియోగాన్ని ప్రాక్టికల్‌గా వేయించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ 13న జరిగే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డిలను నాలుగో నెంబర్‌పై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పలుచోట్ల టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని గంగపట్నం శ్రీనివాసపురం కాలనీలో వార్డు మెంబరు వెన్ను సుప్రజ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటికి వెళ్లి తమ ఓటును సైకిల్ గుర్తుపై వేయాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం గిరిజనులను చిన్నచూపు చూస్తోందన్నారు. టిడిపి ప్రభుత్వం హయాంలో 26మంది గిరిజనులకు ఇళ్ళ స్థలాల మంజూరు చేస్తే వైసిపి ప్రభుత్వం వారిలో ఒక్కరికీ కూడా ఇల్లు కట్టించి ఇచ్చిన పాపాన పోలేదన్నారు. బిసి, ఎస్‌సి, ఎస్‌టిలంతా ప్రశాంతి రెడ్డి గెలుపు కోసం ఎదురచూస్తున్నారు. టిడిపి అధికారంలోకి రాగానే సమస్యలన్నీ పరిష్కరించుకుంటామన్నారు. కార్యక్రమంలో కొండూరు వెంకటరమణారెడ్డి, బోద్దుకూరు సుధీర్, గుండాల కృష్ణారెడ్డి, పర్రి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొండాపురం : మండలంలోని నేకునాంపేట, సాయిపేట పంచాయతీలో ఓంకారం సూచనలు మేరకు సోమవారం పార్టీ శ్రేణులు ప్రచార నిర్వహించారు. నేకునాంపేటలో బాలయ్య ఆధ్వర్యంలో సాయిపేటలో దామా శివబాబు మోహన్ రావు సీనియర్ నాయకుడు గంట నరసింహులు జెడ్‌పిటిసి దామా మహేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి 10 గంటల వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మేనిఫెస్టోను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి



నుండి టిడిపిలో చేరారు. కార్యక్రమంలో చెరుకూరు వెంకటాద్రి, కుంకు జయమ్మ, కుంకు రాజా, వల్లూరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : వేమిరెడ్డి దంపతుల విజయమే లక్ష్యంగా పనిచేస్తామని టిడిపి నెల్లూరు పార్లమెంటరీ మైనారిటీ నాయుకూలు ఎస్‌కె ఇంతియాజ్ పేర్కొన్నారు. సోమవారం కొత్తూరు టిడిపి మైనారిటీ కార్యాలయం నుండి 300మంది ముస్లిములతో కలిసి లేగుంటపాడులో జరిగే ఆత్మీయ సమేవేసానికి ఇంతియాజ్ బయల్దేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సొదరులంతా కలిసి ఎంఎల్‌ఏగా ప్రశాంతి రెడ్డిని ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యదిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో షేక్ వాసిం, సాజిద్, జాకీర్, షేక మల్లిబాబు, సత్తార్ సాహెబ్, షాహిద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

మాఫియా ప్రభుత్వాన్ని తరిమి కొట్టండి

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు నియోజకవర్గం కష్టాలు తొలగాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని టీడీపీ కోవూరు ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. రాజుపా ళెంలో సోమవారం జరిగిన ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆమె మాట్లాడారు. రాజుపాలెం ప్రజలు రాజు లాగా ఉండాలంటే టీడీపీని గెలిపించండి స్థానికఎమ్మెల్యే మాఫీయాకు రాజు పాలెం అడ్డాగా మారిందన్నారు. దోచేసిన రియల్ ఎస్టేట్ ద్వారా వచ్చిన మామూళ్ల పై ఆధారపడిన ఎంఎల్ఎ కు బుద్ధి చెప్పండి,5ఏళ్ల లో ఎలాంటి అభివృద్ధి లేదన్నారు.. నా రాజకీయ అనుభవం



మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

35రోజుల గా ఉంది అయిన కోవూరును అవినీతి రహిత నియోజకవర్గం గా తీర్చి దిద్దుతానని చెప్పారు. పటిష్టమైన గృహాలు, మూడు మండల ప్రజలు సౌకర్యాల కోసం రైల్వే పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, శ్మశాన నిర్మాణాలు, పంట కాలువలకు రివిట్ కాలువలు నిర్మాణాలను చేస్తామన్నారు. ఎమ్మెల్యే గా తనను, ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సైకిల్ గుర్తు పై ఓట్లు వేసి గెలిపిం చలని కోరారు కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విరువూరు శ్రీధర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మెన్ పి. ప్రవీణ్, టీడీపీ నాయకులు కరకట్ట మల్లి, పాతురు రవీంద్ర, నాశం ప్రసాద్, తువ్వరప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళి పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని డికె డబ్ల్యూ కళాశాలలో కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిని వైసిపి నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయ సాయి రెడ్డి సోమ వారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ఎంత ఎక్కువ మంది ఉపయోగించుకుంటే అంత ప్రజాస్వామ్యానికి మంచిది..అందరు ఓటు హక్కును ఉపయోగించుకోవాలని తెలిపారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అత్యంత ప్రజాదరణ ఉందన్నారు.పోస్టల్ బ్యాలెట్ లోనైనా..సాధారణ బ్యాలెట్ లోనైనా..వైసిపికి గతంలో కంటే అత్యధిక



మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

శాతం ఓట్లు నమోదవుతాయని తెలిపారు.నెల్లూరు పార్లమెంట్ పరిధిలో రాజన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి.. నిరుపేద ప్రజలకు చేరువ చేస్తామన్నారు. మరోసారి తమను గెలిపిస్తే అనాథ వృద్ధుల కోసం ప్రత్యేకంగా ఆశ్రమాల ఏర్పాటుకు కూడా కృషిచేస్తామన్నారు. టిడిపి నగర అభ్యర్థి నారాయణ తరపున చీఫ్ ఎలక్షన్ ఏజెంట్‌గా ఉన్న విజయ భాస్కర్‌రెడ్డి సోదరుడు పట్టాభి రామిరెడ్డి ఎలాంటి అనుమతులు లేకుండా బూత్‌లలోకి చొచ్చుకుని వెళ్లడం ఓటర్ల ప్రభావితం చేయడం ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తామన్నార..ఇది చట్టం విరుద్ధం వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌ను రెండు రోజులు పొడిగిం చడం మంచి పరిణామమని తెలిపారు.

కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తా

ప్రజాశక్తి-విడవలూరు

తనను ఎన్నికల్లో ప్రజలు గెలిపిస్తే కోవూరు నియోజకవర్గానికి తన వంతు ఎనలేని కృషిచేస్తానని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. సోమవారం రామతీర్థం గ్రామంలో జరిగిన ప్రచార ర్యాలీ కార్యక్రమంలో ఆమె ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేళ్లుగా గ్రామీణ ప్రాం తాలలో ఎటువంటి అభివృద్ధి జరగలేద న్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో కొచ్చాక గ్రామాలలో తాగునీరు, రోడ్లు,



ప్రచారంలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

డ్రెయిన్లు లాంటి కనీస మౌలిక సదుపాయ ాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డితో కలిసి విడవలూరు మండలం, రామతీర్థం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి చిరునామా అన్నారు. 2014 నుంచి 2019 తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధితో ప్రస్తుత ప్రభుత్వ పనితీరుతో పోలిస్తే ఆ వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. - టిడిపి మీరందరు సైకిల్ గుర్తు పై కోవూరు ఎమ్మెల్యేగా తనను ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఐదేళ్లలో మరింతగా సంక్షేమం

ప్రజాశక్తి-నెల్లూరు

వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు పేద, బడుగు, బలహీన వర్గా ప్రజలు సంతృప్తితో ఉన్నారని, జగనన్ననే మళ్లీ గెలిపించుకుంటామని ప్రచారానికి వెళ్లిన మాతో స్వచ్ఛందంగా ముందుకొచ్చి చెబుతున్నారని వైసిపి యువనేత, పార్టీ నెల్లూరు లోక్ సభ సభ్యులు, విజయసాయి రెడ్డి కుమార్తె నేహారెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం నగరంలోని 39వ డివిజన్లో పార్టీ డివిజన్ ఇన్‌ఛార్జ్ మాణిక్యాల సునీల్, రాష్ట్ర జంగం కార్పొరేషన్ చైర్ పర్సన్ వావిలేటి ప్రసన్న, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం



ప్రచారంలో నేహారెడ్డి

నిర్వహించారు. ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ ప్రభుత్వం నుంచి వారికి అందుతున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లా డుతూ వైఎస్సార్సీపీని గెలిపించుకోవడం ద్వారా రానున్న ఐదేళ్లలో ప్రజలకు మరింత సంక్షేమం, అభివృద్ధి అందిసా రన్నారు. నెల్లూరు అభివృద్ధికి తన తండ్రి విజయసాయి రెడ్డి ప్రత్యేక మేనిఫెస్టో రూపొందించారని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో అందులోని అంశాల తప్పక నెరవేరుస్తారన్నారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ప్రజలంతా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ తన తండ్రి విజయసాయి రెడ్డిని, ఎమ్మెల్యేగా ఖలీల్ అహ్మద్ ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో పార్టీ స్థానిక నేతలు గౌరి, కమలేష్, రోహిత్, పద్మావతి, అనసూయమ్మ, విజయమ్మ, సనిత, జిల్లా పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు మొయిల్ల గౌరి, కర్తం జ్యోతి, పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షులు శశికళా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న కలెక్టర్ హరినారాయణన్

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పరిశీలన

ప్రజాశక్తి-వెంకటాచలం

సర్వేపల్లి నియోజకవర్గ కేంద్రమైన వెంకటాచలంలో సోమవారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటాచలం సమీపంలోని ఇంజినీరింగ్ కళాశాలలో రెండవ రోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులకు కేటాయించబడిన ప్రభుత్వ ఉద్యోగులందరు. ఈనెల 8వ తేదీ లోగా నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫెసిటిలేషన్ కేంద్రంలో తప్పనిసరిగా తమ ఓటు హక్కును నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ వెంట సర్వేపల్లి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిన్న ఓబులేసు ఉన్నారు.



కండువా వేసి ఆహ్వానిస్తున్న దృశ్యం


వలంటీర్లు టిడిపిలో చేరిక..

ప్రజాశక్తి-కావలి.

కావలి పట్టణంలోని 9వ వార్డుకు చెందిన ఆరుగురు వలంటీర్లు సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు.మాజీ కౌన్సిలర్, 9వ వార్డు టీడీపీ నాయకులు బిట్రగుంట శివ ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉదయభాను, సమీరా, అనిత, లహరి, సుజాత, స్రవంతి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి ఎన్డీఎ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకిసాధరంగాఆహ్వానించారు.. ఏకంగా ఆరుగురు వలంటీర్లు తెలుగుదేశం పార్టీలో చేరడం వైసీపీకి పెద్ద షాకిచ్చినట్లు అయింది.. వైసీపీలో అంతర్మధనం మొదలైంది.. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వలంటీర్లు మాట్లాడుతూ కావలి అభివృద్ధి చెందాలంటే కావ్యతోనే సాధ్యమని నమ్మి ఈరోజు తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. అనం తరం క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ వలంటీర్లకు చంద్రబాబు హామీ ఇచ్చారని, అధికారంలోకి రాగానే వారికి పదివేల రూపాయలు జీతం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

పారిశుధ్యం అధ్వానం

ప్రజాశక్తి-నెల్లూరు: పట్టణంలో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. ఆత్మకూరు బస్టాండ్, మద్రాస్‌బస్టాండ్, చిన్నబజార్ సెంటర్లలో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. సంబంధిత అధికారులు పారిశుధ్య మెరుగునకు కృషిచేయాలని ఆప్రాంతవాసులు కోరుతున్నారు.



వేసవిలో జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-మనుబోలు

:వేసవిలో తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను సోమవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. వ్యాక్సిన్ ఎంత ఉంది.. ఏ ఉష్ణోగ్రతలో ఉంచుతున్నారు. ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నా యని సరైన జాగ్రత్తలు పాటించాలన్నారు. 11 గంటల తర్వాత ఎవరు బయటకు రారాదన్నారు. ఓఆర్ఎస్ ద్రావణాన్ని గ్లూకోజ్‌ను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఉపాధి కూలీలు ఎండ తగలకుండా నీడలోనే పనిచేయాల న్నారు. వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశామన్నారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది వడదెబ్బపై అవగాహన కల్పించాలన్నారు. క్షయ వ్యాధిపై అంతా అప్రమత్తంగా ఉండి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ నివారణకు మందులు ఉన్నాయన్నారు. ఆయన వెంట రాజయ్య, పారమ్ సిస్ట పద్మజ, స్టాఫ్ నర్సులున్నారు.



మాట్లాడుతున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ప్రతి అడుగూ అభివృద్ధి వైపు...


ప్రజాశక్తి నెల్లూరు సిటీ

రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి బాటలు వేసేందుకు నారా చంద్రబాబు నాయుడు నడుం బిగించారని ప్రతి అడుగూ అభివృద్ధి వైపేనని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగం 1వ డివిజన్ నవలాకులతోట, హరిజనవాడ, దొరతోపు కాలనీలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే అవ్వా, తాతలకు నెలకు 4 వేల రూపాయల పెన్షన్ నేరుగా ఇంటివద్దకు తెచ్చి అందిస్తారన్నారు.ఏప్రిల్, మే, జూన్ పెన్షన్ కు 1000 రూపాయలు కలిపి జులైలో మొత్తం 7000 రూపాయలు పెన్షన్ ను చంద్రబాబు నాయుడు ఇంటి వద్దకే చేరుస్తా రన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని, అరకొర సంక్షేమం పథకాలతో పాలన సాగిస్తున్నారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టి పేదల జీవితాలలో వెలుగు నింపుతారన్నారు.

మెడికల్‌షాపుపై అధికారుల దాడి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: మండలంలోని సాలిపేట సెంటర్లోని ఓ మెడికల్ అండ్ ఫ్యాన్సీ పై డ్రగ్ (ఔషధ) నియంత్రణ అధికారులు సోమవారం దాడి చేశారు. ఈ దాడిలో అధికారులకు భారీగా శ్యాంపిల్ మందులు లభించాయి. ఔషధ నియంత్రణ అధికారులు పకడ్బందీగా మెడికల్స్ పై దాడి చేసి లక్షల విలువ చేసే మందులను స్వాధీనం చేసుకున్నారు. గ్రామస్తులు ఇచ్చిన సమాచారంతో నెల్లూరు, కావలి డ్రగ్ ఇన్స్పెక్ట ర్లు దాడి చేశారు. మెడికల్ షాప్ యజమాని ఓ గది నిండా ఫిజీషియన్ శాంపిల్స్, బిల్లులు లేని మందులు డంప్ చేసి ఉండడాన్ని అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నెల్లూరులోని మెడికల్స్ నుంచి ఈ అనధికార మందులు తెచ్చినట్లు మెడికల్ షాప్ ఓనర్‌ను డ్రగ్ కంట్రోల్ అధికారుల విచారణ లో చెప్పినట్లు సమాచారం. ఈ మేరకు అధికారులు ఓనర్‌పై చర్యలు తీసుకుంటున్నారు. అక్రమ మందులను స్వాధీనం చేసుకున్నారు. మందుల దుకాణాన్ని సీజ్ చేశారు. ఈ దాడుల్లో ఏడి వీరకుమార్ రెడ్డి, డ్రగ్ ఇన్స్పెక్టర్‌లు వెంకట కృష్ణ, తదితరులు పాల్గొన్నట్టు సమాచారం.

టిడిపి ఇంటింటి ప్రచారం



ప్రజాశక్తి-ఉలవపాడు : మండల పరిధిలో టిడిపి కూటమి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,కందుకూరు ఎం ఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావు, మాజీ ఎంఎ్ఎ డాక్టర్ దివి శివరాం కు ప్రజలు ఘన స్వాగతం పలికారు అడు గడుగునా హారతులు పడుతూ ఆహ్వానిం చారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు గ్రామాల్లో విస్తత ప్రచారం నిర్వహిం చారు. వీరేపల్లి ఎస్టీ కాలనీలో,కె రాజుపాలెం లో గ్రామాలలో భారీ ఎత్తున వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉలవ పాడు మండలల ప్రజలు చూపిస్తున్న అభిమానం మర్చిపోలేనిదని వ్యాఖ్యానిం చారు. ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించానని, తాను ఎంపీగా గెలిచిన తర్వాత బడుగు బలహీన వర్గాలకు ఎక్కువగా సేవ చేస్తా నన్నారు. ఉలవపాడు మండలానికి అత్యధిక ప్రాధా న్యత ఇస్తానన్నారు. ఎంపి అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి, కందుకూరు ఎంఎల్ఎ అభ్యర్థి నాగేశ్వరావుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు ్సుబ్బారావు పాల్గొన్నారు.

నెల్లూరు :టిడిపి అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యో గుల సమస్యలను పరిష్కరిస్తామని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీని వాసులు రెడ్డి తెలిపారు. బ్యాలెట్ ఓట్లు అన్నీ టిడిపికే పడుతున్నాయని అయన ధీమా వ్యక్తం చేశారు. సోమవారం పదో డివిజన్ లో జరిగిన ప్రచారంలో భాగంగా అయన ఇంటిం టికి తిరిగారు. నారాయణనను గెలిపిం చాలని కరపత్రాలు పంపిణీ చేశారు. కాకర్ల తిరుముల నాయుడు, వెంకట్రావ్, వెంకట కష్ణ, షేకర్, సురేష్, శ్రీని వాస్ యా దవ్, మల్లికార్జున స్థానిక టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు ఉన్నారు.



ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు



నిషేధిత ప్లాస్టిక్ విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : పర్యావరణ పరిరక్షణకై నిర్దేశించిన మోతాదులో ఉన్న ప్లాస్టిక్ ఆధారిత ఉత్పత్తులను వినియోగించాలని, నిషేధిత సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వస్తువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ హెచ్చరించారు. నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశాల మేరకు పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో నగర వ్యాప్తంగా డ్రెయిన్ కాలువల పూడికతీత పనులను స్పెషల్ డ్రైవ్ ద్వారా నిర్వహిస్తున్నారు. పనుల పరిశీలనలో భాగంగా స్థానిక 8వ డివిజన్ తడికల బజార్, అరుంధతీయ వాడ ప్రాంతంలో జరుగుతున్న పనులను డాక్టర్ సోమవారం ఉదయం పర్యవేక్షించారు. డాక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక బందాల ఆధ్వర్యంలో నగర వ్యాప్తంగా అన్ని డివిజనుల్లో ప్రతిరోజూ నిషేధిత ప్లాస్టిక్ విక్రయాలపై దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కె. రాజును ఆదరించండి..

ప్రజాశక్తి -నెల్లూరు :కోటమిట్ట షాది మంజిల్ సెంటర్ వద్ద సోమవారం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మైనార్టీలు, పేద బడుగు బలహీన వర్గాల అభివద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఇమ్రాన్ అన్నారు, మోడీ అంటే మత కలహాలు, కాబట్టి సాగనంపాలని అన్నారు, వైసిపి,టిడిపి కి ఓటు వేస్తే, బిజెపి కి ఓటు వేసినట్లే నని, ఎంపీ ఓటు కాంగ్రెస్ కు, సిటీ ఓటు సిపిఎం అభ్యరిథ రమేష్ కు వేయాలని కోరారు, కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు చేవూరు దేవ్ కుమార్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఎఐసిసి ప్రతినిధులు పాల్గొన్నారు

సజావుగా పోస్టల్ బ్యాలెట్

ప్రజాశక్తి-కోవూరు :జిల్లాలో సార్వత్రిక ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా జరుగుతుందని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ చెప్పారు. సోమవారం కోవూరు జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో పోలింగ్ విధులకు హాజరయ్యే సిబ్బందికి ఎన్నికల సంఘం ఓటు హక్కును వినియోగించు కోవడానికి ఫెసిటిలేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు.కోవూరు నియోజకవర్గంలో ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి ఓటు హక్కును వినియోగించు కోవడానికి జిల్లా పరిషత్ హైస్కూల్లో 5 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కోవూరు నియోజకవర్గానికి సంబంధించి 2వేల589 మంది పోస్టల్ బ్యాలెట్ లను వినియోగించుకో నున్నారన్నారు .కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సంజనసిన్హా, కోవూరు రిటర్నింగ్ అధికారి సేథు మాధవన్, మున్సిపల్ కమిషనర్ రమణ బాబు, తదితరులు పాల్గొన్నారు.



సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా..

ప్రజాశక్తి-కోవూరు :

కోవూరు నియోజకవర్గంలో సేవచేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానని కోవూరు టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలి పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మం డల పరిధిలోని తూర్పు అరుంధతీయ వాడలో సోమవారం ఆమె పర్యటించారు. వారికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానికులు ఇక్కడ ఉన్న సమస్యలను వివరించారు. ముఖ్యంగా డ్రెయి నేజీ, పిల్లలు ఎయిడెడ్ స్కూలు, రెండు కిలోమీటర్ల లో ఉన్న చుండు గుంట అరుంధ తీయ వాడను ప్రభుత్వం వారు మెర్జ్ చేశార న్నారు. దానివలన పిల్లలు రెండు కిలోమీటర్లు పోవాలంటే చాలా ఇబ్బందులుగా ఉందని వివరించారు.సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. . కార్యక్రమంలో సుబ్ర మణ్యం, ఇంటూరు విజయ్, వెంకటేశ్వర్లు, శివకుమార్, ప్రసాద్, నల్లబోతు శివమణి, దేవరపాటి బాబు పాల్గొన్నారు.



రాజీనామా లెటర్లను చూపుతున్న వలంటీర్లు

వలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-మనుబోలు

వచ్చే ఎన్నికల్లో వైసిపి విజయం కోసం మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యేగా కాకాణి గోవర్ధన్ రెడ్డి విజయానికి కృషి చేయడానికి మండలంలోని బద్దెవోలు గ్రామ వలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు చేశారు. సోమవారం తమ రాజీనామా లేఖలను సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి చెంచు కృష్ణయ్య కు అందజేశారు. పదిమంది వలంటీర్లు ఉండగా గతంలో ఒక ఒకరు రాజీనామా చేశారు. ఇప్పుడు 9మంది ు వాలంటీర్లు ఒకేసారి రాజీనామాలు చేశారు.

'ఇంటూరి'కి ఘన స్వాగతం

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని పెద్దపవనిలో తెలుగుదేశం పార్టీ కందుకూరు నియోజకవర్గ అభ్యర్థి మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు.టిడిపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకు మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు, ప్రజలు పూలు చల్లుతూ, బాణాసంచాలు కాలుస్తూ, డప్పు శబ్దాల మధ్య ఆత్మీయ స్వాగతం పలుకుతూ సందడి చేశారు. ఎన్నికల్లో నాగేశ్వరరావుకు అండగా నిలబడి గెలిపించుకుంటామని చెప్పారు. పెదపవని గ్రామంలో ఎక్కువగా నివసించే ముస్లిం మైనారిటీ, బలహీన వర్గాల వారందరికీ రాబోయే ప్రభుత్వంలో అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందిస్తామని నాగేశ్వరావు హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. తొలుత మేదరమెట్లపాలెంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని ప్రచారం చేశారు. గ్రామ సర్పంచి కూరపాటి మాధవి, టిడిపి నాయకులు కూరపాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాభివృద్ధికి కషి చేస్తానని నాగేశ్వరరావు తెలిపారు.

టిడిపిలో చేరిన ముత్తినేని బ్రదర్స్

పెద్దపవని వేణుగోపాలస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వర్లు ఆయన సోదరుడు సుబ్బారావు



వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వీరికి ఇంటూరి నాగేశ్వరరావు టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. అమల్లికార్జున,భాను తదితరులు వైసిపిని వీడి టిడిపిలో చేరారు.ఈ కార్యక్ర మంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య, మాజీ ఎంపీపీ గూడూరి కల్పన, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు నాయబ్ రసూల్, షేక్ రఫీ, కిలారి కొండప నాయుడు, రామిశెట్టి మాలకొండయ్య, సయ్యద్ నాయబ్,కరీముల్లా, బొప్పూరి సిద్దయ్య, సత్తెనపల్లి కొండలరావు, సత్తెనపల్లి రాఘవేంద్ర, పందల వినయ్, జనసేన నాయకులు కోటిపల్లి దినేష్, మలిశెట్టి మనోహర్, సామాను అఖిల్ ఉన్నారు.

ప్లాస్టిక్ రహిత తీరం.. కృష్ణపట్నం పోర్టు లక్ష్యం ..

ప్రజాశక్తి–తోటపల్లిగూడూరు : అందమైన ప్లాస్టిక్ రహిత తీరం అదాని కృష్ణపట్నం పోర్టు లక్ష్యమని సీఇఓ జిజె రావు పేర్కొన్నారు. అదాని ఫౌండేషన్, అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సోమవారం బీచ్‌లో సీ వాటర్ స్టాండ్ అ ప్ పేడ్లర్స్ ద్వారా సముద్ర తీరంలో ప్లాస్టిక్ ర హిత బీచ్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. అదాని కృష్ణపట్నం పోర్ట్ సిఓఓ రాజన్ బాబు, సెక్యూరిటీ హెడ్ మేజర్ వెంకటేష్ భాస్కర్, ఫౌండేషన్ హెడ్ రాజేష్ రంజన్ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన కా ర్యక్రమంలో సీఇఓ జిజె రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 72 కి.మీ మేర తీరప్రాంతాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నా యన్నారు. ప్లాస్టిక్ కాలుష్యం వల్ల దుష్ప్రభావాలు సంభవిస్తా యని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలకు, స్థానిక నివాసితులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. సముద్ర తీరం లో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం, తీరప్రాం తం స్థిరమైన నిర్వహణ కోసం కృష్ణపట్నం పోర్టు ప్రత్యేక దృష్టి పెడుతుందని పేర్కొన్నారు. మెరైన్ డిపార్ట్‌మెంట్, కృష్ణపట్నం బీచ్‌లో 11 మంది సభ్యులతో కూడిన టీమ్‌ను గ్రామస్తులతో కలిసి ఏర్పాటు చేశామని తెలిపారు. అదాని కృష్ణపట్నం పోర్ట్ మార్గదర్శకత్వం లో, అదానీ ఫౌండేషన్ బృందం, అదాని పోర్ట్ బృందం సముద్రపు నీటి స్టాండ్ అప్ పేడర్ల లు ద్వారా ప్లాస్టిక్



రహిత బీచ్ ప్రచారాన్ని చేయడంలో గ్రామస్తులను భాగస్వామ్యం చేసిందన్నారు. ఈ ప్రచారానికి మ ద్దతుగా బీచ్‌ను శుభ్రం చేసిన ప్రచార కార్య క్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణపట్నం గ్రామానికి చెందిన పెడలింగ్ టీమ్ సభ్యులను, ప్రచారకర్తలను మెమోంటో లతో సత్కరించారు. పాండిచ్చేరి బీచ్ నుంచి ప్రారంభంమైన తెడ్డు పడవ ల ద్వారా సముద్ర ప్రయాణం 01.05. 2024న కృష్ణపట్నం చేరు కొంది. ఈ బృందం పాండిచ్చేరి, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మీదుగా 350 కిలోమీటర్లు తెడ్డు పడవ సాగిస్తూ తీర ప్రాం తాలు ప్లాస్టిక్ రహితంగా ఉండేందుకు ప్రచారం చేస్తోందన్నారు. భారతదేశంలోని బీచ్‌లను ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు నిలిచినందుకు పేడ్లింగ్ టీమ్ లీ డర్ సతీష్‌ను పోర్ట్ ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందిం చారు.

వైసిపి అరాచక పాలనకు చరమగీతం

ప్రజాశక్తి-మనుబోలు:

వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోడలు శృతి రెడ్డి అన్నారు. మనుబోలు మండలంలోని కొలనుకుదురు గ్రామంలో ఆదివారం సాయంత్రం హరిజనవాడలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ తన మామకు ఓటు వేసి గెలిపిం చాలన్నారు. సర్వేపల్లి నియోజక వర్గం లో టిడిపికి ఆదరణ పెరిగిం దన్నారు. తమ పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై,వైసీపీ అరాచక పాలన చూసి విసుగెత్తి వైసిపి నాయకులు కార్యకర్తలు భారీగా తమ పార్టీలో చేరుతున్నారన్నారు. సర్వేపల్లి లో టిడిపి రికార్డ్ స్థాయిలో మెజార్టీ సాధిస్తుంద న్నారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు నిఖిల్ రెడ్డి, కసిరెడ్డి సునీల్ రెడ్డి, బత్తల సునీల్ రెడ్డి, సురేష్ రెడ్డి, ఏకుల సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.